# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 2 డిసెంబర్ 2025 | 16 పేజీలు


## జైలు నుంచే నామినేషన్




అభ్యర్థి బూర బాబు

2లో

ఓ కేసు విషయమై గత కొన్ని రోజులుగా జగిత్యాల జైల్లో ఉన్న అభ్యర్థి.. సర్పంచ్ అభ్యర్థిగా తన భార్యతో నామినేషన్ వేయించిన వైనం

## నజరానా.. అందేనా..?




- రూ.10 లక్షలు ఏకగ్రీవ పంచాయతీ లకు ప్రోత్సాహం
- రూ.4.10 కోట్లు జిల్లాలో పంచాయతీ నజరాన బకాయిలు
- ఏళ్లుగా ప్రోత్సాహం కోసం ఎదురుచూపులు
- కోనరావుపేటలో కమ్మరిపేట తండా రెండో సారీ ఏకగ్రీవం

2లో

కోనరావుపేట రూరల్ ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికలకు సమయంలోనే ప్రభుత్వం అందించే ప్రోత్సాహము తెరపైకి వస్తుంది. ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షలు ప్రోత్సాహం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం మూడు విడుదల్లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే సర్పంచ్ల నామినేషన్ల పర్వం ముగిసిన తరుణంలో ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహము అందిస్తామని ప్రకటిం చడం, ఆ దిశగా గ్రామ పెద్దలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.





2లో

### రామగుండంలో ఎయిర్‌పోర్ట్

## ఏర్పాటుకు పునరుద్ధరణ

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు

**డిసెంబర్ 3 లేదా 4న కొత్త లొకేషన్‌లో ఏఏఐ సర్వే.. రూ. 50 లక్షలు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఎంపీ మరోసారి చర్చలు.. ఈ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే కీలక ఘట్టం**

గోదావరిఖని ,ప్రభాతవార్త: తెలంగాణలోని పారిశ్రామిక, సింగరేణి ప్రాంతమైన రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు అంశం మరో కీలక ముందడుగు వేసింది. ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టును సాకారం చేసేందుకు పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న కృషి ఫలితంగా, డిసెంబర్ 3 లేదా 4 తేదీలలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్తగా ప్రతిపాదించిన స్థలంలో సర్వే చేయనుంది.



16లో

తెరుచుకున్న కొత్త మద్యం దుకాణాలు..

గల్లీ.. గల్లీన వెలుస్తున్న బెల్ట్ షాపులు..

### మద్యం షాపులకు

## స్థానిక ఎన్నికల కిక్కు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం అధికార పగ్గాలు చేపట్టిన రాష్ట్ర అబ్కారీశాఖ రాబడి 2025 డిసెంబర్ 1నుండే మొదలైంది. స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా మోగడం.. మొదటి విడుత నామినేషన్లు పూర్తయ్యే సమయానికి పాత మద్యం షాపుల టెండర్ల లైసెన్సులు నవంబర్ 30వ తేది పరిసమాప్తం అయింది. టెండర్‌ల ప్రక్రియలో కరీంనగర్ జిల్లాలో 190 మద్యం షాపులను టెండర్లలో చేజిక్కించుకున్న యాజమాన్యాలు డిసెంబర్ 1వ తేది అర్ధరాత్రి నుండే కొత్త షాపుల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు.



### చోరికి గురైన 28 లక్షల విలువ గల

## 136 మొబైల్ ఫోన్లు అందజేత

### మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సెల్ ఫోన్ పోయిన,చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 136 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరి తగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగ పడుతుం దని, ఈ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు

# నజరానా..అందేనా?

**రూ.10 లక్షలు ఏకగ్రీవ పంచాయతీ లకు ప్రోత్సాహం**

**రూ.4.10 కోట్లు జిల్లాలో పంచాయతీ నజరాన బకాయిలు**

**ఏళ్లుగా ప్రోత్సాహం కోసంఎదురుచూపులు**

**కోనరావుపేటలో కమ్మరిపేట తండా రెండో సారీ ఏకగ్రీవం**

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికలకు సమయంలోనే ప్రభుత్వం అందించే ప్రోత్సాహము తెరపైకి వస్తుంది. ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షలు ప్రోత్సాహం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం మూడు విడదల్లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే సర్పంచ్ల నామినేషన్ల పర్వం ముగిసిన తరుణంలో ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహము అందిస్తామని ప్రకటిం చడం, ఆ దిశగా గ్రామ పెద్దలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పల్లెల్లో ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన ఆశా వహుల హడావుడీ జోరందుకుంది. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు కైవసం చేసుకోవాలని ఆశతో పావులు కదుపుతున్నారు. గత ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకగ్రీవ ఆశలు ముందుకు తీసుకొచ్చింది. ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం రూ 10 లక్షలు ప్రోత్సాహం ఇస్తుందని వెల్లడించారు. జిల్లాలో ఏక గ్రీవా లపై అంతగా ఆసక్తి చూపడం లేదు. గత ప్రభుత్వ హయాంలో 2019 ఎన్నికల్లో ఏకగ్రీవ పంచాయ తీలకు రూ.10 లక్షలు ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు. పదవీ కాలం ముగిసినా రూ. 10 లక్షల ప్రోత్సాహం మాత్రం రాలేదు. సర్పంచ్,పాలకవర్గం ఏకగ్రీవ నిధులు ప్రభుత్వం అందించే నిధులతో బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు ఉండవని భావించి, అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన వా రికి నిరాశే మిగిలింది. జిల్లాలో 2019 ఎన్నికల్లో 41 పంచాయతీలు ఏకగ్రీవం గ్రామాభివృద్ధికి నిధులు ఉపయోగపడుతాయని ఊరంతా ఒక్కటై గ్రామపంచాయతీ పాలకవర్గాలను ఏకగ్రీవం చేసుకున్నారు. జిల్లాలో ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలు 41 ఉండగా వీటికి ప్రోత్సాహం కింద. రూ.410 కోట్లు రావాల్సి ఉంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రోత్సాహం కింద ప్రభుత్వం రూ.1 లక్షలు అందజేస్తే దీనిని తెలంగాణ ప్రభుత్వం రూ.10 లక్షల కు పెంచుతున్నట్లు ప్రకటించారు. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో ప్రభు త్వం నిధులు విడుదల చేస్తుందని ఆశగా ఎదురు చూశారు. నిధులు విడుదల కాకపోగా ప్రభుత్వం మారడంతో నిధులు ఊసే లేకుండా పోయింది. మరోవైపు గ్రామపంచాయతీల్లో చేసిన పనులకు బిల్లులు రాక ఒకవైపు సొంతంగా డబ్బులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్లు ఏకగ్రీవ నజరానా వచ్చినా ఉపశమనం లభిస్తుందని భావించి నిధులు రాకపోవడంపై పల్లెల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమయింది. 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలు జరగగా ఫిబ్రవరి 2న పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేశాయి. ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షలు మాత్రం అందకుండానే పాలకవర్గాలు ముగిసి 20 నెలలు గడిచిపోయింది. కనీసం ప్రోత్సాహక నిధులైనా వస్తే ప్రజలకు అవసరమైన పనులు చేయవచ్చని పాలకవర్గాలు భావించినా నిధులు మాత్రం రాలేదు. 2019లో 255 గ్రామపంచాయతీలు ఉండగా, 253 గ్రామపంచాయ తీలకు మూడు విడతలుగా నిర్వహించిన ఎన్నికల్లో 41 గ్రామపంచాయతీలు ఎకగ్రీవం అయ్యాయి. అందులో కోనరావుపేట మండలంలో అజ్మీర తండా, గోవిందరావుపేట తండా, జై సేవాలాల్ భుక్య తండా. జై సేవాలాల్ ఊరు తండా, కమ్మరిపేట తండాలు ఏకగ్రీవంగా నిలిచాయి. ఈ ఎన్నికల్లో మాత్రం మండలంలో కేవలం కమ్మరిపేట తండా మరోసారి ఏకగ్రీవం పంచాయతీగా నిలిచింది. కేవలం కాగితాలపైనే ప్రోత్సాహాలు ఉండడం, ఈసారైనా ప్రభుత్వం ఇచ్చే నజరానా అందిన అనే అనుమానాలు స్థానికంగా వ్యక్తం అవుతున్నాయి.

# జైలు నుంచే నామినేషన్

**ఓ కేసు విషయమై గత కొన్ని రోజులుగా జగిత్యాల జైల్లో ఉన్న అభ్యర్థి ..**

**సర్పంచ్ అభ్యర్థిగా తన భార్యతో నామినేషన్ వేయించిన వైనం**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న వేళ ఓ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జైలులో ఉన్న వ్యక్తి నామినేషన్ వేసిన వైనం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక వివరాల్లోకి వెళితే వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ కు రిజర్వ్ కావడంతో గ్రామానికి చెందిన బూర బాబు బరిలో ఉండాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఓ కేసు విషయమై గత కొన్ని రోజులుగా జగిత్యాల్లో జైల్లో ఉన్న అతను ఎలాగైనా బరిలో ఉండాల్సిందేనని భావించి తన భార్యను ఆదివారం నామినేషన్ పత్రాలతో జైలు వద్దకు పిలిపించుకొని సంతకాలు చేసి ఇవ్వగా బాబు భార్య నామినేషన్ దాఖలు చేసింది. దీంతో ఈ పరిణామం కాస్త హాట్ టాపిక్ గా మారింది. ఇదిలా ఉండగా అభ్యర్థి అభ్యర్థి బూర బాబు సతీమణి బూర వజ్రమ్మ ఇన్ని రోజుల పాటు వేములవాడ అర్బన్ ఎంపీపీగా కొనసాగింది. ఏది ఏమైనా నామినేషన్ వేసిన అభ్యర్థి జైలు నుండి వచ్చి ప్రచారంలో పాల్గొంటారా...? లేదంటే తన తరఫున కుటుంబ సభ్యులు, ఇతర అనుచరులతో ప్రచారం నిర్వహించి జైలులో ఉండే గెలుపు జెండా ఎగరేస్తారా అనే విషయంపై సందిగ్ధత నెలకొంది.



అభ్యర్థి బూర బాబు

## చోరికి గురైన 28 లక్షల విలువ గల

# 136 మొబైల్ ఫోన్లు అందజేత

**మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సెల్ ఫోన్ పోయిన,చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 136 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరి తగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగ పడుతుం దని, ఈ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3.5 కోట్ల విలువగల 1548 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని,సెల్ ఫోన్ల రికవరి కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,సి ఈ ఐ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం సామాజిక భద్రతకు భంగం కలుగుతుందని, దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో ఫోన్ యొక్క వివరాలను ఐంఎఇ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరి చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సీఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు,అజర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ బుగ్గారం కి చెందిన రైతు తిరుపతి వ్యవసాయ పనిమీద వెళ్లిన సమయంలో తన మొబైల్ ఫోన్ను బండిలో ఉంచడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ను ట్రేస్ చేసి రికవరీ చేసి బాధితుడు తిరుపతికి తిరిగి అందజేశారు అలాగే జగిత్యాల పట్టణానికి చెందిన జ్యోతి తన ప్రయాణ సమయంలో తన మొబైల్ ఫోన్ను ఛార్జింగ్కు పెట్టి అక్కడే వేచి ఉండగా,గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ను దొంగలించడంతో వెంటనే అతడు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తో ఫోన్ ఐఎంఈఐ వివరాలను సేకరించి సీఈఐ ఆర్ పోర్టల్ ఫోన్ను ట్రేస్ చేసిన పోలీసులు దొంగిలించబడిన మొబైల్ను స్వాధీనం చేసుకుని బాధితురాలు జ్యోతి అన్న కి కి తిరిగి అందజేశారు విలువైన తమ ఫోనులను తిరిగి అందించినందుకు ఎస్పీకి తిరుపతి, లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , సి ఈ ఐ ఆర్ టీం ఆర్.కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు యాకూబ్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.






## రామగుండంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు పునరుద్ధరణ : ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు

మొదటిపేజీ తరువాయి



రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎయిర్పోర్ట్ ఫ్రీఫీజిబిలిటీ స్టడీ కోసం ఇప్పటికే కేంద్రానికి రూ. 50 లక్షలు చెల్లించిందని తెలిపారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంలో భాగంగా, ఎంపీ వంశీకృష్ణ సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని మరోసారి ప్రత్యక్షంగా కలిసి, ఈ అంశంపై చర్చలు జరిపారు.

**పునరుద్ధరణ: అడ్డంకులు అధిగమించి :** రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు అనేది దశాబ్దాల కల. అయితే, ఈ ప్రక్రియలో గతంలో అనేక అడ్డం కులు ఎదురయ్యాయి. మొదటి దశలో ఏఏఐ పరిశీలించిన స్థలంలో కొండ లు, ఇతర భూభాగ అడ్డంకులు అధికంగా ఉండటం వలన ఆ లొకేషన్ను ఏఏఐ అధికారులు తిరస్కరించిన విషయాన్ని ఎంపీ వంశీకృష్ణ గుర్తుచేశారు. "మేము నిరాశ చెందలేదు. తొలి ప్రతిపాదన తిరస్కరణకు గురైనా, మేము మళ్లీ కేంద్ర అధికారులను, పౌర విమానయాన మంత్రిత్వ శాఖను గట్టిగా ఒత్తిడి చేశాము. ఈ ప్రాంత అవసరాన్ని వారికి వివరించాము. ఫలితంగా, కొత్త లొకేషన్ను పరిశీలించి, ప్రీఫీజిబిలిటీ స్టడీని నిర్వహించేందుకు వారు అంగీకరించారు," అని వంశీకృష్ణ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, తక్షణమే ప్రీఫీజిబిలిటీ స్టడీ కోసం అవసరమైన రూ. 50 లక్షలను కేంద్రానికి చెల్లించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ మేరకు సానుకూల స్పందన, నిధుల మంజూరు ప్రక్రియ వేగవంతం కావడం కేంద్రానికి స్పష్టమైన సంకేతాలను పంపింది.

**మంత్రి హామీ: త్వరలో ఏఏఐ టీమ్ సర్వే :** తాజా పరిణామాలలో భాగంగా, ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలవడం, ప్రాజెక్టు పురోగతిపై చర్చించడం అత్యంత కీలకమైన అంశంగా మారింది. ఈ సమావేశం అనంతరం ఎంపీ మాట్లాడుతూ, "మంత్రి నాకు స్పష్టమైన హామీ ఇచ్చారు. డిసెంబర్ 3 లేదా 4 తేదీలలో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు చెందిన సాంకేతిక బృందం రామగుండం ప్రాంతాన్ని సందర్శిస్తుంది. వారు కొత్తగా ప్రతిపాదించిన ల్యాండ్ను సర్వే చేస్తారు. ఈ సర్వే పూర్తయ్యాక, ప్రీఫీజిబిలిటీ స్టడీకి తుది రూపం ఇస్తారు," అని వివరించారు. ప్రీఫీజిబిలిటీ స్టడీ విజయవంతంగా పూర్తయితే, తరువాతి దశలో భూసేకరణ ప్రక్రియ మొదలవుతుంది. ఆ తర్వాతే విమానాశ్రయం ఏర్పాటుపై తుది నిర్ణయాలు, నిర్మాణ పనులు మొదలవుతాయి. ఈ స్టడీ ఫలితాలు త్వరగా రావాలని వంశీకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

**రామగుండం ప్రాంతానికే కాదు, యావత్తు ఉమ్మడి జిల్లాకు అభివృద్ధి బాట**

రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు అనేది కేవలం రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధికే పరిమితమైన అంశం కాదు. ఇది యావత్తు పరిసర ప్రాంతాల ఆర్థిక, సామాజిక ముఖచిత్రాన్ని మార్చే శక్తివంతమైన ఇంజిన్గా పనిచేస్తుందని ఎంపీ వంశీకృష్ణ గట్టిగా విశ్వసిస్తున్నారు.

**పారిశ్రామిక అభివృద్ధి:** రామగుండం ఉష్ణ విద్యుత్ కేంద్రాలు, ఎరువుల ఫ్యాక్టరీలు (ఆర్ఎఫ్సీఎల్), సింగరేణి బొగ్గు గనులు, ఎన్టీపీసీ వంటి అనేక భారీ పరిశ్రమలకు కేంద్రంగా ఉంది. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, ఈ ప్రాంతానికి జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు, పారిశ్రామికవేత్తల రాకపోకలు సులభతరం అవుతాయి. ఇది మరింత మంది కొత్త పరిశ్రమలను ఆకర్షిస్తుంది.

**సింగరేణికి ఊతం:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) కార్యకలాపాలు ఇక్కడ విస్తరించి ఉన్నాయి. ఎయిర్పోర్ట్ వల్ల సింగరేణి అధికారులు, దేశీయ, అంతర్జాతీయ భాగస్వాములకు రవాణా సౌకర్యాలు మెరుగై, సంస్థ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుంది. ఉద్యోగ, ఆర్థిక అవకాశాలు: విమానాశ్రయం ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది. ఎయిర్పోర్ట్ అనుబంధ పరిశ్రమలు, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ రంగాలలో భారీగా అభివృద్ధి చోటు చేసుకుంటుంది. ఇది స్థానిక యువతకు ఉపాధిని అందిస్తుంది

**ప్రాంతీయ అనుసంధానం:** పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు కూడా రామగుండం ఎయిర్పోర్ట్ ఒక కీలక రవాణా కేంద్రంగా మారుతుంది. ఇది ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల మధ్య మెరుగైన అనుసంధానానికి దోహదపడుతుంది.

**ప్రజల సహకారం అత్యవసరం :** ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడానికి స్థానిక ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఎంపీ వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. "ఇది వ్యక్తిగత విజయం కాదు, రామగుండం ప్రజల ఆకాంక్షలకు, ఈ ప్రాంత భవిష్యత్తుకు సంబంధించిన అంశం. ఈ ఎయిర్పోర్ట్ స్థాపన ఈ ప్రాంతానికి ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకువస్తుంది. భూసేకరణ ప్రక్రియ సమయంలో మరియు తదుపరి దశల్లో అందరూ సహకరించాలి. మీ ఆశీర్వాదంతో రామగుండంలో ఎయిర్పోర్ట్ వచ్చేవరకు నేను నిరంతరం కృషి చేస్తాను, విరామం లేకుండా కేంద్రాన్ని, రాష్ట్రాన్ని సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తాను," అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజలకు భరోసా ఇచ్చారు. మొత్తంమీద, రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ కీలక దశకు చేరుకోవడం ఈ ప్రాంత ప్రజలకు శుభ పరిణామంగా చెప్పవచ్చు. డిసెంబర్ 3 లేదా 4న ఏఏఐ టీమ్ సర్వే పూర్తయి, ప్రీఫీజిబిలిటీ స్టడీ నివేదిక సానుకూలంగా వస్తే, దశాబ్దాల కల సాకారం అయ్యే దిశగా పయనించినట్లే....

## రేపటి నుండి జీపి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

### -- ఎంపిడివో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని 3వ విడత హుజురాబాద్ మండలంలో ఎన్నికలు ఉన్నందున ఈనెల 3వ తేది నుండి గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని హుజురాబాద్ ఎంపిడివో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునీత అన్నారు. హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలను ఆరు క్లస్టర్లుగా విభజించినట్లు, ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లను నియమించినట్లు అన్నారు. వీరు 3వ తేది నుండి క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్లను స్వీకరిస్తారని అన్నారు. సిర్సపల్లి క్లస్టర్ లో నాలుగు గ్రామాలు పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, సిర్సపల్లి, రంగాపూర్ లు ఉన్నాయి. చెల్పూర్ క్లస్టర్ లో చెల్పూర్, శాలపల్లి - ఇందిరానగర్, రాజపల్లి, రాంపూర్ గ్రామాలు ఉన్నాయి. సింగాపూర్ క్లస్టర్ లో సింగాపూర్, తుమ్మనపల్లి, మాందాడి పల్లి గ్రామాలు ఉన్నాయి. కందుగుల క్లస్టర్ లో కందుగుల, అంబేద్కర్ నగర్, ధర్మరాజు పల్లి గ్రామాలు ఉన్నాయి. పెద్ద పాపయ్యపల్లి క్లస్టర్ లో పెద్ద పాపయ్యపల్లి, చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాలు ఉన్నాయి. జూపాక క్లస్టర్ లో జూపాక, కనుకుల గిద్ద, బొత్తలపల్లి గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు తమ నామినేషన్లను క్లస్టర్ లోనే వేయాలని ఆమె కోరారు. క్లస్టర్ అధికారులకు ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలు పాటించాలని, వాటి ప్రకారమే నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ఆమె అన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన - సమాజ భద్రత మన బాధ్యత

కమలాపూర్, ప్రభాత వార్త:

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్



ఏ. జ్యోతి మార్గ నిర్దేశంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జి. మాధవి హాజరై విద్యార్థులకు ఎయిడ్స పై అవగాహన అవసరాన్ని వివరించారు. సమాజంలో ఎయిడ్స వ్యాధి గురించి ఉన్న అపోహలను తొలగిస్తూ, సురక్షిత జీవన శైలిని పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు తెలియజేశారు. ర్యాలీలో విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన – సమాజ భద్రత మన బాధ్యత, సురక్షిత జీవనం – ఆరోగ్యకర భవిష్యత్ వంటి నినాదాలతో ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. జ్యోతి, సీనియర్ అధ్యాపకులు ఈ. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు రజిత, కుమార్, శారద, చంద్రశేఖర్, సరోజ, యామిని, సురేందర్ రెడ్డి తదితర బోధనా సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం...??

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అవుతున్నట్లు తెలిసింది. సోమవారం గ్రామస్తులంతా సమావేశమై గ్రామ అభివృద్ధి కోసం ఎవరు కృషి చేస్తారో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని తీర్మానించుకున్నారు. సర్పంచ్ పదవి ఓసి జనరల్ కు కేటాయించడంతో పత్తి కృష్ణారెడ్డి, కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, కన్నెబోయిన మహేందర్ యాదవ్, కన్నెబోయిన విజేందర్, ఆవుల సంపత్ లు పోటీ పడ్డారు. వీరిలో కృష్ణారెడ్డి శివాలయ అభివృద్ధికి గాను 25.25 లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకు రావడంతో మిగతా వారు గ్రామాభివృద్ధి కోసం పోటీకి దూరంగా ఉంటానని తెలిపారు. దీంతో కృష్ణారెడ్డి ఏకగ్రీవం కానున్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరికలు...

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. తాజాగా హుజురాబాద్ మండలం



పోతిరెడ్డిపేట గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ రాబోయే స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీ అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలు గెలుస్తుందని, దానికి తమ వంతుగా గ్రామం నుండి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఆర్ఓ సోషల్ మీడియాలో ఫొటో వైరల్..

మానకొండూర్: ప్రభాతవార్త :

మానకొండూర్ మండలం ముంజంపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు సోషల్ మీడియాలో ఓ ఫోటో వైరల్ అవుతోంది. వివరాల మేరకు..మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఆదివారం ఎన్నికల నామినేషన్ కేంద్రంలోకి ఓ అభ్యర్థి ఐదుగురు మద్దతుదారులతో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేస్తున్న సమయంలో ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ముంజంపల్లి రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని పలువురు ఆరోపిస్తున్నారు. అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని ఎన్నికల నిబంధనలు చెబుతుండగా, సదరు అభ్యర్థి ఏకంగా ఐదుగురితో నామినేషన్ కేంద్రంలోకి ప్రవేశించి ఫోటో తీసుకుని సోషల్ మీడియాలో పెట్టడం పలు విమర్శలకు తావిస్తోంది. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావు పేట మండలం శివంగాలపల్లి గ్రామంలో మొదటి దఫా పంచాయితీ ఎన్నికల్లో నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి ఫోటో తీసుకునేందుకు రిటర్నింగ్ అధికారి అనుమతి ఇవ్వడంతో జిల్లా స్థాయి అధికారులు అక్కడి రిటర్నింగ్ అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆ సంఘటన మరువక ముందే మానకొండూరు మండలం ముంజంపల్లిలో మరో ఘటన చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన రిటర్నింగ్ అధికారిపై జిల్లా అధికారులు ఎం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## రెండవ రోజు కొనసాగిన నామినేషన్లు..

మానకొండూర్: ప్రభాతవార్త :

మండలంలోని 12 నామినేషన్ కేంద్రాల్లో రెండో రోజు సోమవారం వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. వార్డు సభ్యుల పదవుల కోసం నామినేషన్లు వేశారు. మానకొండూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్లపెల్లి వర్షిణి శేఖర్ గౌడ్ వారి మద్దతుదారులతో అట్టహాసంగా నామినేషన్ వేశారు. పచ్చునూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పార్నంది కిషన్ వారి మద్దతుదారులతో నామినేషన్ లు దాఖలు చేశారు. వెల్ది లో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్. బాపు రావు నామినేషన్ వేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి పాటు పడతామని అభ్యర్థులు తెలిపారు.






## బిఆర్ఎస్ అభ్యర్థిగా జంగ శిరీష వెంకటరమణారెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి జనరల్ మహిళా కేటగిరి లో భాగంగా జంగ శిరీష



వెంకటరమణారెడ్డి తమ నామినేషన్ సోమవారం రోజున వేశారు. నామినేషన్ రెండవ రోజు కావడంతో మూడు గ్రామాలైన కొండాపూర్,



సుందరగిరి, నవాబుపేట గ్రామాలకు చెందిన వార్డు సభ్యుల, సర్పంచ్ అభ్యర్థుల తమ తమ నామినేషన్లు నామినేషన్ స్వీకరణ కేంద్రమైన సుందరగిరిలో దాఖలు చేశారు. రెండవ రోజు రద్దీ ఎక్కువ ఉండటం వలన ముందే టోకెన్లు జారీ చేసి సాయంత్రం సమయం ముగిసే వరకు అధికారులు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం సాయంత్రం 5గంటలకు నామినేషన్ల పర్వం ముగియనున్నది.

## ఎన్నికల కోడ్ వర్తింప చేయాలి

### ఎలక్షన్ కమిషన్ స్పందించి సీఎం పర్యటనను నిలిపివెయ్యాలి...

### జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్రంలోని మంత్రులకు ఎన్నికల కమిషన్ నియమావలి వర్తించద అని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో వసంత గారు మాట్లాడుతూ నవంబర్ 26 సాయంత్రం కోడ్ అమలుపై ఎలక్షన్ కమిషన్ స్పష్టత ఇవ్వగ, రాష్ట్రం లో స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో జిల్లాల పర్యటన చేయడం ముమ్మాటికీ కోడ్ ఉల్లాంఘూనా కిందకే వస్తుందన్నారు. రాజ్యాంగ బద్ధమైన కుర్చీలో కూర్చొని రాజ్యాంగ సంస్థలపై కనీసం విశ్వాసం, గౌరవం లేకపోవడం, వాటికి విలువ ఇవ్వకపోవడం సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులకు తగదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అర్బన్ ఏరియాల్లో అభివృద్ధి పనుల నెపంతో గ్రామాల నుండి జనాలను పోగేసి మీటింగ్ లు పెట్టి, ప్రభుత్వం తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించాలనే ప్లాన్ వేశారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పనితీరును అపహాస్యం చేసేలా, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలనే భావనతో కార్యక్రమం రూపొందించుకోవడం సరికాదన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి తక్షణమే పర్యటన నిలిపి వేసేలా కమిషన్ ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్ నాయకత్వంలో, జగిత్యాల బీఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఎం స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లాంఘించడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ పాల్గొన్నారు.



# ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి

### కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి

**కోరుట్ల,టౌన్, ప్రభాత వా ర్త** ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం పద్మశాలి భవనం లో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 22 మంది మోతె బిందు సమస్యతో బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఒక్కొక్కరికి రూ.20వేల విలువ సర్జరీల ఉచితంగా చేయించి శస్త్ర చికిత్స అనంతరం వీరిని 3న ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురానున్నారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్‌రెడ్డి, కార్యదర్శి ఏలేటి



లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గుంటుక చంద్రప్రకాశ్, గుంటుక సురేష్ బాబు, అజయేంధర్ రావు, ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్, ఉపాకిరణ్, మంచాల జగన్, స్వరాజ్, గుణాకర్ రెడ్డి, మండలోజు రవీందర్, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, భూంరెడ్డి పాల్గొన్నారు. ప్రజా సేవే లయన్స్ లక్ష్యంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణకు పునరంకితమై పని చేస్తామని లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు.




# వైభవంగా అయ్యప్ప పడిపూజ

కోరుట్ల, ప్రభాత వా ర్త



పట్టణంలోని కొత్త మున్సిపల్ వద్ద అయ్యప్ప అష్టాదశ కలశ మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. గూడెం గురు స్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్య వైదిక నిర్వహణలో పట్టణ పురోహితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ గురు స్వామి గట్ల ఆనంద్ ఆధ్వర్యంలో గుండేటి రమేష్ స్వామి 18వ దీక్ష సందర్భంగా అయ్యప్ప మెట్ల పూజ, ధర్మ దండన స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గణపతి, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు ఫల, పంచామృత అభిషేకాలు జరిపి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు భజన భక్తులను అలరించాయి. . ఈ కార్యక్రమంలో గురు స్వాములు చిద్రాల నారాయణ, సాయిరాం గోపాల్, మరి పెల్లి రవి గౌడ్, తోటరాజు, గుండేటి ప్రసాద్, మచ్చ రాము, గుండేటి మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గీతా జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణం లోని కల్లూరు రోడ్ లో గల గ్లోబల్ హైట్స్ హై స్కూల్ లో గీత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ విశోఖ తీర్థ స్వామి వారు మాట్లాడుతూ భగవంతుని వాక్కు భగవద్గీత అని జగద్గురు శ్రీ కృష్ణ పరమాత్మ మానవకల్యానికి ఇచ్చిన సందేశమే శ్రీమద్ భగవద్గీత అని అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో కంఠస్తం చేయించిన మొదటి అధ్యాయం లోని శ్లోకాలను సామూహికంగా పిల్లలతో పారాయణం చేయిం చారు. ఈ కార్యక్రమంలో మంచాల జగన్, వోద్నాల రామారావు దంపతులు,ఖాన్దేశ్ లక్ష్మీనారాయణ ,చింత సూర్యనారాయణ, కరెస్పాండంట్ లక్ష్మీ, డైరెక్టర్ ప్రకాష్ డైరెక్టర్ ప్రకాష్ పాల్గొన్నారు.

# మ్యాదరి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

### .అధ్యక్షులుగా చిలువేరి విజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ మ్యాదరి సంఘం నూతన కార్య వర్గాన్ని సోమవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షులుగా చెలివేరి విజయ్, ఉపాధ్యక్షు లుగా మోహన్ లు ఎన్ని కయ్యారు. నూతనంగా ఎన్నికైన చిలివేరి విజయ్ మాట్లా దుతూ సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తా అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,



ఉపాధ్యక్షులను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మండల కేంద్రంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

కథలాపూర్, ప్రభాతవార్త :



కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కథలాపూర్ వైద్యాధికారి డా.పి.సింధూజ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం గురించి పీహెచ్సి కేంద్రంలో ప్రతిజ్ఞ చేయించారు. మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ వైద్యారోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అనేది హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలను ఏకం చేయడానికి ఒక ప్రపంచ ఉద్యమం అని, రెడ్ రిబ్బన్ అనేది హెచ్ఐవి తో నివసించే ప్రజలకు అవగాహన, మద్దతు యొక్క సార్వత్రిక చిహ్నం అని తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు టి.వేణుగోపాల్.ఐ.సుగుణ.హెల్త్ సూపర్వైజర్ టి. శ్రీధర్, ఫార్మసిస్టులు టి.శ్రీలత. డి.విజయ్ గౌడ్,స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్స్ బి.శ్రీధర్.జి.విజేత , ఎంఎల్ హెచ్పి లు మమత, అభిషేక్ జాన్,ఏఎన్ఎంలు గంగా,మంజుల,రజిత,శిరీష,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# అష్ట ద్రవ్య లక్ష్మీగణపతి హోమము

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం హనుమాన్ పాశువతం చేపట్టారు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ ల ఆధ్వర్యంలో నిత్య మండపారాధ నవదవ రోజు దత్త పారాయణ హోమము ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం శ్రీ లక్ష్మీగణపతి చతురావృతి తర్పణ సహిత చతురావృతి అష్ట ద్రవ్య లక్ష్మీగణపతి హోమము చేపట్టారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలె నర్సయ్య, ఆలయ ఈవో కాంతరెడ్డి, ధర్మకర్త లు గడ్డం కిరణ్, నేమురి భూమయ్య, పెంట అరవింద్, అల్లె సదాశివ్, శ్రీనివాసు, రాచకొండ దేవరాజు, కొటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు


మేడిపల్లి, ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీలోచేరికలు జోరందు కున్నాయి.. మండలం లోని దమ్మన్నపేట మాజీ సర్పంచ్ టీఆర్ఎస్ నాయకులు కాచర్ల సురేష్, నాయకులు శేరు భూమేష్ మునుగోరి నారాయణ, మహేష్ నాగభూషణ్ నరేష్ లు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకులు రమేష్ రెడ్డి, నాయకులు నగేష్, రాఘవ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ సర్పంచుకు సన్మానం

**కథలాపూర్, ప్రభాతవార్త :** కథలాపూర్ మండలం రాజారామ్ తండా సర్పంచిగా తిరుపతి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయనను, ఉపసర్పంచ్ రాజేందర్ ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తొట్ల అంజయ్య సోమవారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి యువకులు నాయకత్వం వహించాలని వారి నాయకత్వంతోనే దేశము పటిష్టంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోక్య నాయక్, మెట్పల్లి కిరణ్ కుమార్, కల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల నియమావళిని పాటించాలి

**నల్గొండ రూరల్ డిసెంబర్ 01, ప్రభాతవార్త** నల్గొండ మండలం చెన్నూగూడెం, దోమనపల్లి గ్రామాల్లో కాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నల్గొండ సీఐ రాఘవులు, ఎస్సై సయిదాబాబు గ్రామాన్ని సందర్శించారు. ఎలక్షన్ సమయంలో శాంతి భద్రతలు కాపా డాలని ప్రజలకు సూచనలు చేశారు. ఎవరూ డబ్బులు, మద్యం పంపిణీ చేయ కూడదని హెచ్చరికలు చేశారు. ఎలాంటి వివాదాలు, గొడవలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్వచ్ఛందంగా, నిష్పక్ష పాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ఎన్నికల వరకు పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించ నున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సిఐ రాఘవులు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు, కానిస్టేబుల్ శ్రీకాంత్, యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు... .

# రెండవ రోజు నామినేషన్ కేంద్రాలలో సందడి

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలో రెండవ దఫలో జరిగే పంచాయతీ ఎన్నికలకు గాను ఆరు క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయగా, రెండవ రోజు సోమవారం కేంద్రాల వద్ద నామినేషన్ల వేయుటకు పెద్ద ఎత్తున అభ్యర్థులు తరలిరావడంతో సందడిగా మారింది, దీంతో కేంద్రాల వద్ద క్యూ లో అభ్యర్థులు నిలబడి తమ నామ పత్రాలను అందజేస్తున్నారు, మొత్తం మండలంలో 19 సర్పంచ్ స్థానాలకు గాను 48 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించుకున్నారు, 186 వార్డు స్థానాలకు గాను 165 మంది నామినేషన్ సెట్లు అధికారులకు అందజేశారు, సాయంత్రం 5 దాటినా కూడా అభ్యర్థులు తమ నామినేషన్ల దాఖలుకు లైన్లో ఉన్నారు,

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుండ భీమ లింగం 59 , గత కొద్దిరోజులుగా ఆల్కహాల్ కు బానిసై,తాగడం మానలేక పోతున్నాననే బాధతో,సోమవారం రోజున మధ్యాహ్నం సమయంలో ఇంట్లో తనకు తానుగా ఉరి వేసుకుని చనిపోయినాడు అని మృతుని భార్య గుండ లింగవ్వ ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జిపిఫ్ ఫైనల్ పేమెంట్స్‌కు వడ్డీ కలపండి

**జడ్పీ సీఈఓ కు పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పరిషత్ పరిధిలో పనిచేయుచు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ 2023!!2024, 2024!!2025 ఆర్థిక సంవత్సరం వడ్డీ కలిపి ఫైనల్ పేమెంట్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నరేష్ గారికి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు దాదాపు జిల్లాలో 30 మంది ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ ఫైలు పెండింగ్ లో ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించగలరని వారు కోరారు

## లలితమాత ఆలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రత్యేక పూజలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో గల 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్యా సతీమేతంగా చేరుకోగా పూజారి గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు అనంతరం నందయ్యా లలితమాతకు ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నలుమాను గంగాధర్,మాజీ సర్పంచ్ గాజంగి భారతి,చెల్లం సత్తయ్య తదితరులున్నారు.

## ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు సుధాకర్ అజయ్ గణేష్ తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా కోయల్ కార్ కిషన్ అధ్యక్షులుగా కోయల్ కార్ శ్రీధర్ ప్రధానకార్యదర్శిగా జి. రాజన్న కార్యదర్శిగా కె. రమేష్‌కోశాధికారిగా కె. సురేష్ ఎన్నికైనట్లు తెలిపారు.వీరిని పలువురు అభినందించారు.



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలికి డాక్టరేట్

**డి సుజాతకి వృక్షశాస్త్రంలో డాక్టరేట్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి వృక్ష శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యురాలుగా పనిచేస్తున్న డి సుజాత కు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి వృక్ష శాస్త్రంలో టిష్యూ కల్చర్ ఫైటో కెమికల్ అనాలసిస్ అండ్ ఫార్మకాలజికల్ స్టడీస్ ఇన్ రూబియా కార్డిఫోలియా అనే శీర్షిక పైన రూబియా కార్డిఫోలియా అనే మొక్క పైన పీహెచ్డీ పూర్తి చేశారు. ప్రొఫెసర్ టి క్రిస్టోఫర్ రూబెన్ పర్యవేక్షణలో గత 8 సంవత్సరాలుగా పరిశోధన కొనసాగించి నేడు అనగా 26నవంబర్ బుధవారం రోజు న పీహెచ్డీ పూర్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ లలిత కుమారి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ కరుణాకర్ రావు మరియు ఎక్స్టర్నల్ పరిశీలకులుగా ప్రొఫెసర్ మద్దెల అరుణ వృక్ష శాస్త్ర విభాగం తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్, సైన్స్ డీన్ ఆధ్వర్యంలో పీహెచ్డీ వైవా పూర్తి చేశారు. వీరి అవార్డును కాకతీయ విశ్వవిద్యాలయ, సైన్స్ డీన్ ప్రొఫెసర్ హనుమంతు ప్రకటించారు. ప్రొఫెసర్ నాన్న రామస్వామి, ప్రొఫెసర్ సదానందం, ప్రొఫెసర్ వి కృష్ణారెడ్డి హాజరయ్యారు. వీరి పిహెచ్డి పూర్తి చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట



రామకృష్ణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య వైస్ ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్, డాక్టర్ వాసవి, డాక్టర్ సంగీత రాణి, డాక్టర్ నీరజ, మల్లికార్జున్, డాక్టర్ వాసాల వరప్రసాద్, రామచంద్రం, సంకీసత్యం, గొల్లపల్లి తిరుపతి, సునీత, జ్యోత్స్న, సంగీత, సాయి, నరేష్ మల్లేశం, గీత మొదలైన కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య మరియు ఇతర అధ్యాపకులందరికీ, వృక్షశాస్త్ర విభాగంలోని క్రిస్టోఫర్ సార్ ల్యాబ్ లో సహాయం చేసిన డాక్టర్ గండు రాజేందర్, డాక్టర్ పడాల తిరుపతి మరియు ఇతర ల్యాబ్ మేట్స్ కి, పీహెచ్డీ పూర్తి చేయడంలో సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## సీనియర్ సిటిజెన్స్ డిమాండ్లు పరిష్కరించాలి

**టాస్కా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ డిమాండ్లు సత్వరం పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రం లోని టాస్కా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.సీనియర్ సిటిజెన్స్ సమస్యలు పరిష్కారం, సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు



చేయాలన్నారు.ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ ఇవ్వాలని,హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని,సీనియర్ సిటిజెన్స్ కు రాష్ట్రము లో ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని, సోమవారం మొదలైన పార్లమెంట్ శీతా కాలం సమావేశాల్లో 2019 లో వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం లో చేసిన సవరణ ల బిల్లు ను ప్రవేశ పెట్టి ఆ మోదించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథమ్, కోశాధికారి వెళమల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కే. గంగాధర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి, గొల్ల పల్లి అధ్యక్షులు వీరా రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి ఎం. డీ. యా కూబ్, బొబ్బటి కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు

**ఆర్థికాభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధార పడింది**

**చీరల పంపిణీ కొనసాగుతున్న కార్యక్రమం**

**చీరల పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాలి**

**ప్రజా పాలన ఉత్సవాలు అడ్డుకునే ప్రయత్నం**

**ప్రతిపక్షాలు మానుకోవాలి**

**ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి**

**డబుల్ బెడ్రూం లబ్దిదారులు ఇళ్లలో చేరాలి..**

**మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి..**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భవిష్యత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధారపడి ఉంది అన్నారు తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం.ఉచిత విద్యుత్ అమలుతో వ్యవసాయం విద్యుత్ అధిక వినియోగం అవసరం అనిరాష్ట్ర విభజన లో రాష్ట్రం పై భారం వేయకుండా కేంద్రం 2400 మెగా వాట్స్ కేటాయించింది అన్నారు రాబోయే ఇరవై ఏళ్ల లో అవసరమయ్యే విద్యుత్ వినియోగం పరిగణలోకి తీసుకొని, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అన్నారు సోలార్, నీటి వనరులు ద్వారా చేపట్టే విద్యుత్ ఉత్పత్తికి తక్కువ వ్యయం అవుతుంది అన్నారు థర్మల్ విద్యుత్



అధిక వ్యయం తో కూడుకున్నప్పటికీ ..గ్యారంటీ విద్యుత్ అని పేర్కొన్నారు మెగా పవర్ పవర్ ప్రాజెక్ట్స్ రామగుండం,పాల్వంచ, మక్నూల్, ఏర్పాటు చేస్తున్నారు అన్నారు బొగ్గు లభ్యత ఉన్న స్థానంలో విద్యుత్ ఉత్పాదన ఏర్పాటు చేయాలి అన్నారు రామగుండంలో జెన్ కో ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలనీ రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేశారు అన్నారు 2014 లో యాదాద్రి పవర్ జనరేషన్ ప్రతిపాదన చేశారు అన్నారు రామగుండం లో విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటది అన్నారు యాదాద్రి కన్నా రామగుండంలో విద్యుత్ నిర్మాణ వ్యయం తగ్గుతుంది అన్నారు ప్రస్తుత విద్యుత్ యూనిట్ ధర.. భవిషత్ ధరతో పోల్చడం ఏమిటి అన్నారు విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాలను ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు.ప్రతి అంశాన్ని విమర్శించడం సరికాదు..నిర్మాణాత్మకంగా ఆలోచించాలు అన్నారు భవిషత్ తరాల కోసం వినియోగం కోసం రామగుండంలో 2400 మెగా వాట్ ల ఏర్పాటు చేస్తున్నాం అన్నారు మూసి వేసిన బీ థర్మల్ ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ ఏర్పాటు రామగుండం ప్రాంత ప్రజల ఆకాంక్ష అన్నారు రాష్ట్ర ప్రభుత్వం భవిషత్ తరాల అవసరాల కోసం ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తుంటే ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా పాలన ఉత్సవాలను అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు అన్నారు నిత్యావసరాల వస్తువుల పంపిణీ మాదిరి చీరల పంపిణీ కొనసాగుతున్న ప్రక్రియ అని దీన్ని కొనసాగించాలన్నారు.చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిలిపి వేయడం సరికాదు అన్నారు ఎన్నికల సంఘం పునః సమీక్షి ంచి, చీరల పంపిణీ పై ఆంక్షలు తొలగించాలనీ పేర్కొన్నారు చీరల పంపిణీ యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి కోరారు.డిసెంబర్ 25 గడువు లోగా లబ్దిదారులు ఇళ్ళలోకి చేరాలనీ లేఖా రాసిన అన్నారు డబుల్ బెడ్రూం లో అన్ని సౌకర్యాలు కల్పించిన ఎందుకు వెళ్లడం లేదన్నారువిద్యుత్ సౌకర్యం, మిషన్ భగిరథ ద్వారా నీటి వసతి కల్పించినం అన్నారు.గత ఎన్నికల కన్న రెండు మసాలా ముందుమౌలిక వసతులు కల్పించకుండానేఎన్నికల్లో లబ్ది పొందేలాఇల్లు పంపినీ చేశారు ఇది లబ్దిదారులను మోసం చేయడమే నాని పేర్కొన్నారువట్టణంలో అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలు తొలగించాల నీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ దుర్గయ్య బండ శంకర్ గాజుల రాజేందర్ మన్సూర్, రాధా కిషన్ రావు, రజినీకాంత్ ఏంటి ముఖేష్ కన్నా రఘువీర్ గౌడ్ స్వామి రెడ్డి తదితరు పాల్గొన్నారు

# వివాహ వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే దంపతులు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణానికి చెందిన సముద్రాల భానుమూర్తిజీవన ల 25వ వివాహ వార్షికోత్స వం శ్రీ శ్రీ బంకేట్ శ్రీ హాల్లో సోమవారం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనా దేవి దంపతులు హాజరయ్యారు. వారికి నూతన వస్త్రాలను అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు రాణవేణి సుజాత సత్యనారాయణ, డాక్టర్ మానస డాక్టర్ ఆనందబాబు దంపతులు పాల్గొని భానుమూర్తి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సర్పంచ్ పదవి 28.60 లక్షలు..?

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఒ గ్రామంలో సర్పంచ్ పదవికి పలువురు అభ్యర్థులు నామినేషన్లు వేయగా..కొందరు గ్రామాభివృద్ధి పెద్దమనుషులు ఒకరిద్దరు మినహా మిగతా అభ్యర్థులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేసి..ఏకంగా సర్పంచ్ పదవికి రూ.28.60 లక్షలకు వేలం వేసినట్లు సమాచారం.వేలంలో అత్యధిక డబ్బులకు పాట పాడిన వ్యక్తికే అవకాశం ఇవ్వాలి..ఎవరైనా ఈ నిర్ణయాన్ని దిక్కరిస్తే పలు రకాల నిబంధనలు కూడా విధించినట్లు తెలిసింది.ఒకరిద్దరు అభ్యర్థులు వీరి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలువగా..సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఈనెల 3న నామినేషన్లు ఉపసంహరించు కోవాలని పెద్ద మనుషుల ఆదేశం ఇచ్చినట్లు సమాచారం..ఏది ఏమైనా ఎంత మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించు కుంటారో,ఎంత మంది రంగంలో ఉంటారో 3వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

# సిఐటియు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి.

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్



**చొప్పదండి ప్రభాతవార్త,** సెంటర్ ఆఫ్ ఇండియ న్ ట్రేడ్ యూనియన్స్ తెలంగాణ రాష్ట్ర 5వ జిల్లా మహాసభల ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ కోరారు ఈ మేరకు ఈనెల7,8,9 తేదిలో మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న మహాసభల విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ అమాలి కార్మికుల ఇతర కార్మికుల విస్తృత జనరల్ బాడీసమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని వాల్పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చొప్పదండి అమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కొమ్మనవేని అశోక్ నాయకులు గుంట అంజయ్య మారం సత్తయ్య పిట్టల కొమురెల్లి మారం గంగమల్లు మంద మల్లేశం అరిగే కరయ్య రేగుల తిరుపతి ఒడెలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

జిల్లా విద్యాధికారి కె.రాము.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, అన్ని సేవల కన్నా గొప్ప సేవయే ఉపాధ్యాయుని సేవ అని, సమాజాన్ని మార్గదానికి భగవంతుడు కల్పించిన అదృష్టం ఉపాధ్యాయ వృత్తి అని, దీన్ని ప్రతి ఉపాధ్యాయుడు ఒక బాధ్యతగా భావించాలని జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు.పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఎస్సా రెస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌకి వేణుగోపాల్ ఉద్యోగ విరమణ ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి కారి రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని తను జ్ఞానాన్ని, శీలాన్ని ఏర్పరచుకొని సమాజానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. చౌకి వేణుగోపాల్ ఉపాధ్యాయ వృత్తికి ఎంతో వన్నెతెచ్చారని డ్రాప్ అవుట్లను కాకుండా చూశారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను, పెంచారని విద్యార్థుల ఉన్నతికై అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్, ప్రధానో పాధ్యాయురాలు కనకతార, వి.బి.మహర్షి, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు బోనగిరి దేవయ్య, ఆనంద్ రావు,శ్యామ్ కుమార్, బి. చిన్నయ్య, గణేష్, నర్సింగ్ రావు, విజయ భాస్కర్, వేణుగోపాల్, బాలకిషన్,తపస్ జిల్లా కార్యదర్శులు వేముల శ్రీలత , భవాని,మండల అధ్యక్షులు మేకల మనోజ్, గోనెల ప్రసాద్ ,కార్యదర్శులు జయేందర్, రఘునాథ్ ,విజయ,సౌజన్య, కీర్తి,ఉపాధ్యక్షులు గంగాధర్,ప్రేమ్ కుమార్,రవీందర్ తదితరులు పాల్గొనారు.

# అపోహలు పోవాలి... అవగాహన పెరగాలి

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అపోహలు విడనాడి, అవగాహన పెంపొందించుకోవాలని మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన పెంపు,అపోహల నివారణ,బాధితులకు అండగా నిలిచే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణ పద్ధతులు, స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యత, సురక్షిత రక్తదానం,గర్భిణీ స్త్రీలలో హెచ్ఐవి నివారణ,అలాగే యాంటిరెట్రోవైరల్ చికిత్స వల్ల కలిగే లాభాల గురించి నిపుణులు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వారిపై ఉన్న వివక్ష, అపహాస్యం తగ్గించేందుకు సమాజంలో సానుభూతి, గౌరవ భావన పెంపొందించాల్సిన అవసరాన్ని కూడా ఈ సందర్భంగా వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల ,సిహెచ్ఓ వెంకటలక్ష్మి,ఎంపీహెచ్ఈఓ రమేష్,ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# హోలియా దాసరి కుల సంక్షేమానికి కృషి

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** హోలియా దాసరి కుల సంఘ సంక్షేమానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. సోమవారం 4 వ వార్డులోని హోలియా దాసరి కుల సంఘ నాయకులను కలిసారు. వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాలు, కాలనీలో మౌలిక వసతుల మెరుగుదల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. దాసరి కుల సంఘ సభ్యులు సూచించిన సమస్య లను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. సమాజం ప్రతి వర్గం అభివృద్ధి చెందాలి ఏ ఒక్క కులం వెనుక పడకూడదు అనే లక్ష్యంతో పనిచేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం దాసరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సుకు పద్మాక్షి మల్టీస్పెషలిటీ హాస్పిటల్ స్త్రీల ప్రత్యేక వైద్యురాలు డా. పుప్పాల సంధ్యారాణి పటేల్ పాల్గొని విద్యార్థిని విద్యార్థు లకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో చాలామంది ఎయిడ్స్ పై అవగాహన లేక భయపడు తుంటారని, వారి అపోహలు తొలగించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, సెక్రెటరీ జైపాల్ రెడ్డి, క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, డాక్టర్ పుప్పాల సాగర్ పటేల్, ఆల్ రౌండర్ గంగాధర్, ప్రిన్సిపాల్ దేవరాం తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు బాధితులకు రూ.20వేల నష్ట పరిహారం చెల్లింపు

మల్యాల, ప్రభాతవార్త

కొండగట్టు దిగువ ప్రాంతంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన బొమ్మల దుకాణాల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం నష్టపరిహారం నగదును అంద జేసినట్లు మల్యాల తహసిల్దార్ వసంత తెలిపారు, ఈ మేరకు పూర్తిగా దగ్ధమైన షాప్ యజమానులకు రూ,20 వేల చొప్పున నష్టపరిహార ం అందజేసినట్లు వివరించారు, కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు,



## జర్నలిస్టుల మహా ధర్నా విజయవంతం చేయాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై 3న తలపెట్టిన మహా ధర్నా విజయవంతం చేయాలని ఐజేయు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం పిలుపునిచ్చారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో పాత్రికేయులతో కలిసి మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వ నిరక్ష్య వైఖరిని ఖండించారు. జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడియేషన్, ఆరోగ్య బీమా, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ప్రభుత్వము ఆదుకోవాలని డిమాండ్ చేశారు, జరిగే మహా ధర్నాలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని



కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పాప గారి యాదగిరి గౌడ్, ఎర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరిగే రమేష్, సంయుక్త కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కోశాధికారి సిరిపురం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు, సంతోచారి, షబ్బీర్, సభ్యులు బొంగు మల్లేశం, గుడికాడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎస్ ఈ సీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి**

**మౌలిక సదుపాయాలు తనిఖీ చేయాలి**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాత వార్త :**

రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు(ఆర్ ఓ) లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు వివిధ అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ తో కలిసి శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ ఈ సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఆర్ ఓ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర




సదుపాయాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికారులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోనేలా పీఓ లు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ ఓలకు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణలో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ షరీఫుద్దిన్, నోడల్ అధికారి భారతి, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ప్రశంసా పత్రాలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:జిల్లాలోని స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ఎంపికైన హెచ్ఎంలు, బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు సోమవారం అందజేశారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వే నిర్వహించగా జిల్లాలోని 650 స్కూల్స్ సర్వేలో పాల్గొన్నాయి. 8 పాఠశాలలు అత్యధిక స్కోర్ పొంది ఎంపికయ్యాయి. కేటగిరి 1 (1 నుంచి 8వ తరగతి వరకు) ఎంపీపీఎస్ నేరేళ్ల, యూ పీ ఎస్ పోతుగల్, ఎంపీపీఎస్ మర్రిగడ్డ, ఎంపీపీఎస్ సిరిసిల్ల నెహ్రూ నగర్, కేటగిరి 2 కింద (9 నుంచి 12వ తరగతి వరకు) జడ్పీ హై స్కూల్ జిల్లెల్ల, జడ్పీ హై స్కూల్ వెల్జిపూర్, కేజీబీవీ ముస్తాబాద్, వివేకానంద హైస్కూల్ వేములవాడ ఎంపికకాగా,



ఆయా విద్యా సంస్థల హెచ్ఎంలు, బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు అందజేసి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, అధికారి సతీష్. తదితరులు పాల్గొన్నారు.




## హీరాలాల్ తండా పంచాయితీకి ఏకగ్రీవ తీర్మానం




**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:గంభీరావుపేట మండలం హీరాలాల్ తండా గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రామస్తులు సోమవారము ఏకగ్రీవంగా తీర్మానించారు. తండాలోని గ్రామస్తులంతా కలిసి సర్పంచ్ గా భూక్య పద్మ, ఉప సర్పంచ్ గా అజ్మీర కిషన్ తో పాటు ఆరు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. నామినేషన్లకు ముందే నూతన పాలకవర్గాన్ని తండావాసులు ఏకగ్రీవంగా తీర్మానించుకోవడంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పాలకవర్గాన్ని కలిసి అభినందించారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



:ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించాలని అన్నారు. అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

## వెల్జీపూర్ లో వ్యవసాయ బావుల వద్ద వరుస చోరీలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని వెల్జిపూర్ గ్రామంలోవరుస దొంగ తనాలు జరుగుతున్నాయి. గ్రామానికి చెందిన గుండ శ్రీనివాస్ వ్యవసాయ భావి వద్ద విద్యుత్ లైన్ను దొంగలు కట్ చేసి రాగి వైరును అపహరించారని ఆవేదన చెందారు. అదే గ్రామానికి చెందిన గుండ వెంకటేష్ రైతుకు సంబందించిన స్తంభం నుండి భావి వరకు ఉన్న విద్యుత్ వైరును కూడా చోరీ చేసినట్లు తెలిపారు. నాలుగు రోజుల ముందు రేణుక ఎల్లమ్మ గుడి బోర్డుకు ఉన్న రాగి వైరును కూడా గుర్తు తెలియని వ్యక్తులు రాగి వైరు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఒకే గ్రామంలో వరుసగా జరిగిన ఈ ఘటనలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న దుండగులపై దృష్టిపెట్టాలని రైతులు కోరారు.

## విధి నిర్వహణలో అలసత్వం వద్దు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



అంగన్ వాడి ఉపాధ్యాయులు విధుల పట్ల అలసత్వం వహించకూడదని సిడిపివో ఉమారాణి పేర్కొన్నారు. మండల కేంద్రముతో పాటు నర్సక్కపేట గ్రామాల్లో సోమవారం ఉపాధ్యాయుల సెక్టార్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశములోనెలవారి రిపోర్టులను తనిఖీ చేశారు. ఆన్ లైన్ రిపోర్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోసూపర్ వైజర్లు చంద్రకళ, సూర్యకళ, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజు, అంగన్ వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులకై కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త;**

ండు సంవత్సరాలుగా లేనిది కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందని జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆరోపించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడి రమేష్ ఆధ్వర్యంలో సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో మండల బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రభుత్వం వద్ద రూపాయి లేదంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామపంచాయతీలను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. రెండేళ్లుగా లేనిది కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే గ్రామాల్లోని ప్రజలంతా ఐక్యమత్యంతో పంచాయతీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు గంట అశోక్, వాజిద్ హుస్సేన్, పత్తి స్వామి రాజ్, సర్వోత్తమ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయంగా వెల్జీపూర్ పాఠశాల

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని వెల్జి పూర్ లోఉన్న జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాల స్వచ్ఛ హరిత విద్యాలయంగా ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు స్వామిరెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలోపాఠశాల ఎంపికైన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, విద్యాధికారి వినోద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా స్థాయిలోపాఠశాల ఎంపిక పట్ల గర్వంగా ఉందని స్వామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు నూతన జిల్లా కమిటీ ఎన్నిజిల్లా అధ్యక్షునిగా ఎగమంటి ఎల్లారెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : సిరిసిల్ల సిఐటియు జిల్లా అధ్యక్షుడిగా ఎగమంటి ఎల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కోడం రమణ, జిల్లా ఉపాధ్యక్షులుగా మూషం రమేష్ , గుర్రం అశోక్ , గురజాల శ్రీధర్ , సూరం పద్మ , జిల్లా సహాయ కార్యదర్శులుగా అన్నల్దాస్ గణేష్ , రమేష్ చంద్ర , గీస బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులుగా నక్క దేవదాస్ , సిరిమల్ల సత్యం , ఎలిగేటి రాజశేఖర్ , మల్యాల నర్సయ్య , బూర శ్రీనివాస్ , బదవేణి మంజుల , సావన పెల్లి రాములు , మూసం సురేష్ , దాసరి రూప , గట్ల స్వప్న , బెజుగం సురేష్ , జిందం కమలాకర్ , కవిత , కాసారపు శంకర్ , సావన పేల్లి శీను , కుమ్మరి కుంట కిషన్ , కుడిక్యాల కనకయ్య , సావన పెల్లి ప్రభాకర్ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి

**ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల విధులు, బాధ్యతలపై సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల సూక్ష్మ పరిశీలకుల (మైక్రోఅబ్జర్వర్ల) పాత్ర కీలకమని, వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే రీపోలింగ్ కు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు వ్యవహరించాల్సిన పలు అంశాలపై సమగ్రంగా వివరించారు. పోలింగ్ కేంద్రం లోపల అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా? లేదా అనే విషయాన్ని చెక్ లిస్ట్ ఆధారంగా పరిశీలించి నిర్ధారించుకోవాలన్నారు. జిల్లాలో 3,536 పోలింగ్ స్టేషన్లకు గాను 110 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు,




పోలింగ్ కు ఒకరోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలను మైక్రో అబ్జర్వర్లు చేరుకోవాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని, మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసిన 13 రకాల గుర్తింపు కార్డులను ఓటు హక్కు వినియోగించుకోవడానికి అనుమతించాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులను కిటికీల దగ్గర కనబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోపు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వస్తే వారికి టోకెన్ లు ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేల చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి. ఎన్నికల సాధారణ పరిశీలకుడు జి. రమేష్ ఎన్నికల పోలింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని అన్నారు. సూక్ష్మ పరిశీలకులు సాధారణ పరిశీలకుడి అధీనంలో పనిచేస్తారని, నిష్పక్షపాతంగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమిస్తున్నారా? అనే విషయాలను పరిశీలించాలన్నారు. మాక్ పోలింగ్ నిర్వహణ, ఓటర్ల గుర్తింపును ఓటరు కార్డులు, నిర్దేశించిన కార్డుల ప్రకారం జరుగుతుందా అనే విషయాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకుడు మనోహర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో ఓటర్లు ఓటు వేయడానికి వచ్చినప్పుడు వారిని నిరుత్సాహ పర్చకుండా అతని ఓటును వినియోగించుకునేలా సహకరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు చాకచక్యంగా వ్యవహరించాలని, పోలింగ్, కౌంటింగ్ జరిగే సమయంలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా ప్రశాంతగా నిర్వహించాలని సూచించారు. అనంతరం బ్యాలెట్ బాక్స్ ను ఉపయోగించే విధానం గురించి డెమో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డీపీఓ రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు నరేష్, రామ్, రవికుమార్, మైక్రో అబ్జర్వర్లు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ నిస్పాక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎన్నికల ప్రక్రియ నిస్పాక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలనిజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ సోమవారం జనరల్ అబ్జర్వర్ రమేష్ తో కలిసి రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ



రాండమైజేషన్ చేపట్టినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ కు చికిత్స కంటే .. నివారణే మేలు

**యువత ఎట్టి పరిస్థితుల్లోని ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

ఎయిడ్స్ కు చికిత్స కంటే .. నివారణే మేలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి చికిత్స కంటే నివారణే మేలని తెలిపారు. దేశంలో 140 కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి




దేశ వ్యాప్తంగా ఈ రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీంట్లో భాగంగానే జిల్లాలో ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరికీ ముఖ్యంగా యువత ఎట్టి పరిస్థితుల్లో ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ కుటుంబాన్ని కాపాడాలని సూచించారు. సమాజాన్ని, ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని, అదే విధంగా మీ వ్యక్తిగత ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీలో నీ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జిల్లా ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వాటి యొక్క లక్షణాల గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. మన జిల్లాలో దాదాపు 2573 మంది వరకు వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం లో 83 మంది ఎయిడ్స్ బారిన పడ్డారని అందులో 6 గురు గర్భవతులకు డెలివరీ చేశామని తెలిపారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ మరియు ఎస్సే రైటింగ్ లలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పలువురు వక్తలు ఎయిడ్స్ వ్యాధి గురించి విపులంగా చర్చించారు. మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, వైద్య సిబ్బంది విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై



తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు సోమవారం రూపాయలు 40 వేల విలువగల దుస్తువులను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ టీఎల్ రమేష్ కుమార్ , దినీతి ఏజెంట్ వూటూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కొండగట్టులోని బొమ్మలు, పూజ సామాగ్రి అమ్ముకునే దుకాణాలు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం చాలా బాధాకరం. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రద ప్రమాదంలో పలు కుటుంబాలు సర్వస్వం కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ ఎండి ప్రదీప్ చౌదరి, అక్షయ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు స్పందించి ఫ్రీడమ్ ఆయిల్ తరపున కొండగట్టు ప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సూచించడంతో ఈరోజు ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంతోష్, రాజశేఖర్, రాంబాబు, రాకేష్, వామన్, సాయి తదితరులు పాల్గొన్నారు



## నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

సోమవారం జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా ఎన్నికలలో అధ్యక్షుడిగా గాజుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా ప్రభుత్వ యాజమాన్యానికి సంబంధించిన స్కూల్ అసిస్టెంట్ ని నియమించాల్సిన నిబంధనలు ఉండగా వాటిని అతిక్రమించి జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ లోని ఉపాధ్యాయునికి కట్టబెట్టడం నిబంధనలకు విరుద్ధ మన్నారు. దీనిపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ప్రభుత్వ ఉపాధ్యాయులకు చట్టబద్ధంగా రావాల్సిన అన్ని హక్కులను సాధించుకుంటామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు జాన్ సుధాకర్ గారు, ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాస్, కోశాధికారి బి.శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇందిర సరస్వతి, ప్రసాద్ రావు, రమేష్ రెడ్డి,ఐలయ్య , స్వామి, జక్కోజు వెంకటేష్, మైసయ్య, చిరంజీవి, వెంకటయ్య, ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

నగరంలోని పారమిత విద్యాసంస్థలలో గీతాజయంతి వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత ఖండంపై జన్మించినందుకు



ధన్యులమని, జన్మ సార్ధకత చేసుకునేలా భగవద్గీత అందరి ఇళ్ళలో ఉండేలా ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి, అందులోని జ్ఞానాన్ని సంపాదించి, పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విధ్యార్థులకు సూచించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఛైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందిస్తూ, గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, వి.యు. యం ప్రసాద్, హనుమంతరావు, ప్రశాంత్, బాలాజి, కవిత, గోపి క్రిష్ణ , శ్రీకర్, శర్మిష్ఠ, ఉపాధ్యాయులు,విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామక్రిష్ణకాలనీ సర్పంచ్ బీజేపీ అభ్యర్థిగా సుగుర్తి రేఖ నామినేషన్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

రామకృష్ణ కాలనీ సర్పంచ్ గా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి సతీమణి సుగుర్తి రేఖ నుస్తులాపూర్ ఎన్నికల కార్యాలయం లో సోమవారం నామినేషన్ దాఖలు చేసారు. తన మద్దతు దారులతో, కొంతమంది గ్రామస్తులతో కలిసి ఆర్బాటం లేకుండా నామినేషన్ దాఖలు చేసారు. గత పన్నెండేళ్లుగా తన భర్త జగదీశ్వరా చారి గ్రామ ప్రజల సంక్షేమం కోసం తన వంతుగా సహాయకార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని సర్పంచ్ అభ్యర్థి రేఖ పేర్కొన్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న నిధులతో గ్రామం



లో ఎన్నో ప్రయోజనకరమైన అభివృద్ధి పనులను చేయడం జరిగిందని అందుకే ప్రజలు అభివృద్ధి కి సహకరించేవారికే పట్టం కడతారని అన్నారు. మన్నెంపల్లి సర్పంచ్ గా పొన్నం సునీత అనిల్ నామినేషన్.. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా.... పొన్నం సునీత అనీల్ గౌడ్ నామినేషన్ దాఖలుసోమవారం తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పొన్నం సునీత అనిల్ గౌడ్ సోమవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది మాజీ మేయర్ రవీందర్ సింగ్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బూడిద ప్రేమలత వేణు కుమార్ మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా పొన్నం సునీత అనిల్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు , యువకులు,నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు



## సత్తా చాటిన ఉమ్మడి జిల్లా ఖోఖో జట్టు

**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టు తృతీయ స్థానం సాధించింది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరువులో నవంబర్ 28 29 30 తేదీలలో నిర్వహించిన 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీల్లో విశేష ప్రతిభ చాటిన ఉమ్మడి జిల్లా బాలుర జట్టు పలు జిల్లాల జట్ల పై విజయం సాధించి సెమి ఫైనల్ కు ప్రవేశించింది. సెమీ ఫైనల్ లో ఆదిలాబాద్ జట్టు తో తలపడి ఓటమి చెంది తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా బాలుర జట్టును జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు,సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, సంఘ సభ్యులు ట్రాఫిక్ ఆర్ ఐ కుమారస్వామి, వి సూర్య ప్రకాష్, చిట్టి తిరుపతిరెడ్డి, డాక్టర్ ఏ రవీందర్, డాక్టర్ వి నవీన్ కుమార్, ఎస్.కె ముయిద్దీన్, కట్ట సంతోష్, బి శేఖర్, ఆర్ తిరుపతిరెడ్డి, యోగేష్, వి శ్రీలత ,పి జ్యోతి, జి రేణుక, సంధ్య, ఖోఖో కోచ్ లు నరేష్, వెంకటేష్, ఆనంద్, జలంధర్,కరుణాకర్, అశోక్ సీనియర్ క్రీడాకారులు, తదితరులు విజయం సాధించిన క్రీడా కారులను అభినందించారు.



కరీంనగర్ వార్త

## నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి....

### రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు వెంకటేశ్వర్లు..

**మానకొండూర్: ప్రభాతవార్త :**

మండలంలోని రెండు నామినేషన్ క్లస్టర్లను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు



వి.వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు.మానకొండూర్, గట్టుదుద్దెనపల్లి గ్రామల్లోని స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ సెంటర్లను పరిశీలించి,నామినేషన్ ల ప్రక్రియ పరిశీలించారు.అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని,పోటీచేసే అభ్యర్థులకు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని,ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ వి.వరలక్ష్మి ్మ,సీఐ సంజీవ్ ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు..

### కరీంనగర్ రూరల్ ఏసీపి విజయ్ కుమార్..

**మానకొండూర్: ప్రభాతవార్త:**

రెండవ విడత సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఏసీపి విజయ్ కుమార్ తెలిపారు.నామినేషన్ లు దాఖలు చేసే క్లస్టర్ కేంద్రాల వద్ద



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేసామన్నారు.సోమవారం మానకొండూర్ మండలం అన్నారం, పచ్చునూర్, ఊటూరు గ్రామలలో ఏర్పాటు చేసిన నామినేషన్ లు స్వీకరించే కేంద్రాలను ఏసీపీ విజయ్ కుమార్,తహసీల్దార్ విజయ్ కుమార్,సీఐ సంజీవ్ తో కలసి పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని,నామినేషన్ సెంటర్ వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సందర్భంగా నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని కేంద్రాలలో ఉన్న అభ్యర్థులకు ఏసీపీ సూచించారు

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

### డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ చందు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్, చెల్పూర్, జమ్మికుంట, వావిలాల, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని ప్రభుత్వ ఏరియా వైద్యులు, వైద్య సిబ్బంది పట్టణాలలో, గ్రామాలలో ఫ్లెక్సీలు చేతపట్టుకుని ప్రజలలో అవగాహన పెంచేందుకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరిడెంట్ నారయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పాటు మన దేశంలో, మన రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధిపై అన్ని వర్గాల ప్రజల్లో ఒకపరిపూర్ణ అవగాహన వచ్చిందని, దీనితో చాలా సంవత్సరాలుగా ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అయినప్పటికి అక్కడక్కడ కొద్దో.. గొప్పో.. కేసులు నమోదు అవుతున్నాయని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చందు అన్నారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన




ర్యాలీలో డాక్టర్ చందన హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ హెచ్ఐవి నివారణ మనందిరి బాధ్యత అని, ఓ యువత మేలుకో.. హెచ్ఐవి గురించి తెలుసుకో.. కండోమ్ వాడండి.. హెచ్ఐవిని నివారించండి.. ఆరోగ్యమే ముద్దు.. హెచ్ఐవి వద్దు.. సురక్షిత శృంగారం.. జీవితం బంగారం.. హెచ్ఐవి గురించి చర్చిద్దాం.. దానిని నివారిద్దామంటూ నినాదాలతో పట్టణంలోని గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్‌లో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి గాలిలో ఉండే అంటువ్యాధి కాదని, అంటించుకుంటే.. అంటుకునే వ్యాధి అని, నేటి యువతరం ఈ వ్యాధిపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని డాక్టర్ చందు విజ్ఞప్తి చేసారు. ఈ ర్యాలీలలో డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ సంధ్యారాణి, విస్‌డమ్ కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ తులసిదాస్, డాక్టర్ జరినా, వైద్య సిబ్బంది అరుణ, సదానందం, నరేందర్, ఏఎన్ఏంలు, విద్యార్థులు, ఆశ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# టెండర్ ను రద్దు చేయాలని డిప్యూటి తహశీల్దార్ కు వినతి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శివారులో ఏర్పాటు చేయతలపెట్టిన సాలిడ్ వేస్ట్‌వేస్ట్ టు ఎనర్జీ ప్రాసెసింగ్ యూనిట్ టెండర్ ను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ సాయి కృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ తో పాటు ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే ప్రాజెక్టును ప్రభుత్వం పక్కన పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కొత్తపల్లి సమీపంలో ఈ యూనిట్ నెలకొల్పడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు ఆరోగ్యపరంగా తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డు నుంచి వెలువడే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు సహా అనేక రకాల అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాలు తప్పవని వారు అన్నారు. వాతావరణ కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, సమీప గ్రామాల్లోని పశువులు, జంతువులకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని వారన్నారు. ప్రజారోగ్యం పర్యావరణ భద్రత దృష్ట్యా, కొత్తపల్లి సమీపంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, ఈ ప్రాజెక్టును నివాస ప్రాంతాలకు దూరంగా మరొక ప్రదేశానికి తరలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎండి. ఖాలీద్ హుస్సేన్, వేల్పుల రత్నం, సాదుల రవీందర్ బాబు, మేకల తిరుపతి, వేల్పుల ప్రభాకర్, పసుల స్వామి, ప్రకాష్, వెంకట రమణ, రమేష్, గోపాల్ రావు, గోస్కుల ముత్యం రాజు, ఉప్పు శ్రీనివాస్, చందు, రవీందర్, దొంత సంపత్, సొల్లు దశరథం, ఎండి. లడ్డు, ఎండి. అజ్జు, రాజేశ్వర రావు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతు కన్నీరు తుడిచిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి..

### విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి..

### రైతు బాధ చూడలేక..

### మరో ఎద్దును కొనిచ్చిన ఎమ్మెల్యే..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన వారికి రైతుల కష్టసుఖాలు అంటే ఎంటో.. గ్రామాలలో పుట్టి పెరిగిన వారికి తెలుస్తుంది. రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో బాషబోయిన రాజేందర్ అనే రైతుకు చెందిన ఎద్దు ఒకటి విద్యుత్ షాక్‌తో సోమవారం మృతి చెందింది. ఈ సంఘటనపై రైతు రాజయ్య విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన వారు అంతగా స్పందించకపోవడంతో కలత చెందిన రైతు మానసికంగా కృంగిపోయాడు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మడిపల్లి గ్రామానికి చేరుకుని ఎద్దు చనిపోయిన రైతు రాజయ్య కుటుంబాన్ని ఆయన ఓదర్చాడు. ఒక రైతుకు రెండు ఎద్దులు ఎంత అండదండగా ఉంటాయో.. ఆ కుటుంబాన్ని ఎలా సాకుతాయో.. రైతుల స్థితిగతులు నాకు తెలుసని, ఈ సంఘటన జరగడం అంటూ రైతు రాజయ్యను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఓదార్చి, సమీప గ్రామంలో ఉన్న మరో ఎద్దును కొనుగోలు చేసి రైతు రాజయ్యకు అందజేసి, అతని కన్నీళ్లను తుడిచిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు చలించిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైన చరిత్రలో ఎద్దు ఎడ్చిన ఎవుసం.. రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడలేదని ఆయన ఆవేదనతో అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల బాదలంటే ఎమిటో తనకు తెలుసునని, ఎద్దు లేకపోతే ఎవుసాయం ముందుకు సాగదని రాజయ్య ఎవుసాయం ఎప్పటిలాగ సాగడానికి తనవంతుగా చిన్న సహకారం అందించానని ఆయన అన్నారు. అంతటితో ఆగకుండా విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి, ప్రమాదవశాత్తు మరణించిన జంతువులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే సహాయాన్ని మడిపల్లి రైతు రాజయ్యకు తక్షణమే అందించాలని విద్యుత్ శాఖ డిఈకి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే చేసిన సహాయానికి మడిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. రాజయ్య కుటుంబం కౌశిక్‌రెడ్డికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వెంట జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఏసిఎస్ జమ్మికుంట అధ్యక్షులు పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, పోల్నేని సత్యనారయణ, సామాజిక కార్యకర్త అంబాల ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలభివృద్ధి....

### -- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

*వీణవంక, ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతోనే గ్రామాలభివృద్ధి జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల మండల కార్యశాల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాల్లో బిజెపి బలపరిచిన సర్పంచులు భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి గ్రామం నుండి పోటీ చేసే అభ్యర్థుల పేర్లు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి టికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, సీనియర్ నేతలు పెద్ది మల్లారెడ్డి, మారముల్ల కొమురయ్య, ముత్యాల రవీందర్, చేతి వెంకటేశ్వర్లు, కొండల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి తో వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



# ఉత్తమ కౌన్సిలర్ గా సుజాత

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐసిటిసి సెంటర్ లో కౌన్సిలర్ గా పని చేస్తున్న సుజాత ఉత్తమ కౌన్సిలర్ గా ఎంపిక చేసింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో ఆమెకు జిల్లా వైద్య శాఖ అధికారి, డాక్టర్ వెంకట రమణ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధ, డిఐఓ డాక్టర్ సాజిద, డాక్టర్ రాజ్ గోపాల్ పాల్గొన్నారు.



# రామగుండంలో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు..మరో ముందడుగు

**3 లేదా 4 తేదీల్లో రామగుండంను సందర్శించనున్న ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



పెద్దపల్లి, ప్రభాతవార్త: రామగుండంలో ఎయిర్ పోర్టు వచ్చే వరకు నిరంతరం కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. గత 2 సంవత్సరాలుగా తాను చేస్తున్న కృషితో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు మరో ముందడుగు పడిరదని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంపై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. మొదట ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు, అడ్డంకులు ఉండటం వల్ల వారు ఆ లోకేషన్‌ను రిజెక్ట్ చేశారని గుర్తు చేశారు. కానీ తాను మళ్లీ వారిని ఒత్తిడి చేసి, ప్రీఫీజిబిలిటీ స్టడీని కొత్త లోకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూ.50 లక్షలు ప్రీఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించినట్లు ఎంపీ తెలిపారు. ఈ స్టడీని వేగవంతం చేయడానికి మళ్లీ సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపినట్లు ఎంపీ వెల్లడిరచారు. కేంద్ర మంత్రి ఎయిర్ పోర్టు ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఈ నెల 3 లేదా 4 తేదీలలో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుందని తెలిపారు. ప్రీఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు స్థాపన వల్ల రామగుండం, సింగరేణి ప్రాంతం, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలు సహా మొత్తం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఇది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకొస్తుందని, అందరూ సహకరించాలని, ప్రజల ఆశీర్వాదంతో రామగుండంలో ఎయిర్‌పోర్ట్ వచ్చే వరకు కృషి చేస్తానని చెప్పారు.




## ఉత్తమ సేవలు అందించిన తిరుపతికి అవార్డు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టిబి యూనిట్‌లో సీనియర్ చికిత్స పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న దేవ తిరుపతి అవార్డు అందుకున్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనలో కృషి చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.వి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా దేవ తిరుపతి ఈ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న దేవ తిరుపతిని పలువురు వైద్య అధికారులు, సిబ్బంది అభినందించారు.

## రేపు అయ్యప్ప పడి పూజ మహోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్‌లో గురు స్వామి చంద్రమౌళి వెంకటేష్ శర్మలచే రేపు అయ్యప్ప పడి పూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గండి వసంత లక్ష్మి సదానందంలు తెలిపారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహా పడి పూజ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సాయంత్రం 6:30 గంటలకు అయ్యప్ప పడిపూజ అనంతరం తీర్థ ప్రసాదం వితరణ, అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్ర స్టాలిన్ గౌడ్, అనంతుల రాజు, బద్రి దేవేందర్ పటేల్, కొండిల్ల రాములు మారుపాక రాజయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 94శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నవంబర్ నెలలో 10,29,000 టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 9,69,656 టన్నులతో 94శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జిఎం బి.వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెలలో 52,50,000 క్యూబిక్ మీటర్లకు గాను 60,37,039 క్యూబిక్ మీటర్లతో 115శాతం ఓబి తీసినట్లు పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తిలో వార్షికంగా నవంబర్ ముగింపు నాటికి 54,53,000 టన్నులకు గాను 55,13,851 టన్నులతో 101శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు సమష్టిగా, అంకిత భావంతో మరింత కృషి చేసి బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## రామగుండం కమిషనరేట్‌లో నిషేధాజ్ఞల కొనసాగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వఅద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.12.2025 నుంచి 01.01.2026 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. అదేవిధంగా కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ డిసెంబర్ 01, 2025 ఉదయం 6 గంటల నుంచి జనవరి 01, 2026 ఉదయం 6 గంటల వరకు అమలు లో ఉంటుందని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నా లు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి సూచించారు.

## మక్కాన్ సింగ్‌కు జ్యువెలర్స్ సంఘం శుభాకాంక్షలు

. గోదావరిఖని ,ప్రభాతవార్త: ..



.రామగుండం కోసం 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ మంజూరు చేయించడంలో కీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌కు బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల రవీంద్రాచారి, పల్లెర్ల శ్రీనివాస్, కోశాధికారి నలమాసు రాజన్న, సునీల్ జాధవ్, మామిడిపల్లి శ్రీధర్, నార్ల ప్రసాద్, గుంట వినోద్, విష్ణు జాధవ్, తిరుపతి, సందీప్, హనుమాన్ జాధవ్, జ్యోతిరాం పాటిల్, సంజూ ముబీన్‌తో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా రాకేష్ జన్మదినం .

గోదావరిఖని ,ప్రభాతవార్త: ...

కపిల్ చిట్‌ఫండ్ మేనేజర్ తంగళ్లపల్లి రాకేష్ 34వ పుట్టినరోజు సందర్భంగా.. సోమవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం అమ్మ పరివార్ ఆశ్రమంలో ఉన్న అనాథ పిల్లలు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టి 25 కేజీల బియ్యం, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. అలాగే రక్తదానం కూడా చేశారు.రాకేష్ సేవాభావాన్ని ఆశ్రమ పిల్లలు, వృద్ధులు అభినందించారు. మరిన్ని పుట్టినరోజులు ఇలాగే సేవాతత్పరంగా జరుపుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు రెడ్డి భాస్కర్, శనిగరపు మల్లేష్, శివ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమిష్టి కృషికి జీఎం అభినందనలు

.... గోదావరిఖని ,ప్రభాతవార్త: ...

. నవంబరులో ఆర్‌జి-1 ఏరియాలో నిర్దేశించిన 3,96,400 టన్నుల బొగ్గు లక్ష్యానికి 3,25,427 టన్నుల ఉత్పత్తితో 82 శాతం సాధించినట్టు జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 90 శాతం ఉత్పత్తి నమోదు అయినట్టు చెప్పారు. ఉద్యోగులు-విరమణ పొందినవారికి సేవలువైద్యశిబిరం, పెన్షనర్లకు లైవ్ సర్టిఫికెట్ శిబిరంఒమెగా ఆసుపత్రి నిపుణులతో ఆర్‌జి-1 ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పదవి విరమణ పొందిన వారికి 15 రోజులపాటు లైవ్ సర్టిఫికెట్ శిబిరం చేపట్టారు. నాణ్యత వారోత్సవాలు ప్రారంభంబొగ్గు నాణ్యతపై సూచనలుజీడీకే ఓసీ-5 గనిలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. నాణ్యత పెంపుపై విభాగం సూచనలు చేసింది. శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభంఆర్‌జి-1 కార్యాలయంలో శిశు సంరక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. మహిళా ఉద్యోగులకు ఇది ఉపయుక్తమని యాజమాన్యం తెలిపింది.ఓసీ-5 గనిలో పనితీరు సమీజీడీకే ఓసీ-5 గనిలో ఆపరేషన్‌లు, డంప్ ప్రదేశంలో మొక్కల పెంపును యాజమాన్యం పరిశీలించింది. నూతనంగా నిర్మించిన వర్క్‌షాప్‌ను ప్రారంభించింది.

## ఘనంగా భగవద్గీత దినోత్సవ వేడుకలు




పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో భగవద్గీత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలతో పాఠశాల భక్తి, ధర్మం జ్ఞానం, విలువలతో నిండిపోయింది. విద్యార్థులు భగవద్గీత 6వ అధ్యాయాన్ని పూర్తిగా చదివి, శ్లోకాలను శుద్ధోచ్ఛరణతో పారాయణం చేశారు. శ్లోకాల భావం పిల్లలలో ధర్మబోధ, నియమం, ధైర్యం, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశనం చేసింది. తెలుగు ఉపాధ్యాయురాలు సృజన భగవద్గీతలోని ముఖ్య సారాంశాన్ని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సనాతన ధర్మం, మనిషి జీవితంలో కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, ఎలా గుణాలను అలవర్చుకోవాలి, ఎలా ధర్మపథంలో నిలబడాలి అనే సందేశాలను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటల నుండి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం ఆ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి 3 రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 8 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్గ వెంకటేష్ ముందు సోమవారం హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. 7గురికి మొత్తం రూ.14వేల జరిమానా విధించారని, ఒక వ్యక్తి రెండవ సారి పట్టుబడగా 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

# పొరుగు ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్ల పై ఆశలు

**పట్టణాల నుండి పల్లె బాట,,,,,,!**

**ప్రయాణాలకు ముందే మొదలైన టికెట్ బుకింగ్‌లు**

**అభ్యర్థులకు వారి ఓట్లే కీలకం !**

**మల్యాల, ప్రభాతవార్త** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన సర్పంచ్ ఎన్నికలకు దేశ ,విదేశాలు,పట్టణాలలో స్థిరపడ్డ వారు కూడా తమ గ్రామాల లో జరిగే ఎన్నికలలో ఓటేసేందుకు పల్లెల వైపుఅడుగులు పెడుతున్నారు, పల్లెల్లో ఒక్క ఓటు వజ్రంతో సమానం కాగా, ఒక్క ఓటుతో ఓటమి ,గెలుపు ఆధారపడి ఉండడం తో అభ్యర్థులు పల్లెల్లో ఉండని ఓట్లపై దృష్టి సారిస్తున్నారు,తెలంగాణ ప్రాంతంలో అనేక మంది ఉపాధి నిమిత్తం పలు గల్ఫ్ దేశాలకు వెళ్లగా, అనేకమంది ఉపాధి వ్యాపారం విద్య, ఉద్యోగం రీత్యా కూడా బెంగళూరు ,మహారాష్ట్ర, హైదరా బాద్ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో స్థిరపడ్డారు, తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వేలుబడిన వెంటనే ఆశావాహుల తో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు ఈసారి ఎన్నికలో దీటైన వ్యక్తిని ఎన్నికల బరిలో దింపాలని మంతనాలు కూడా జరిగిపోయాయి, గ్రామాలు దాటి బయట ఉంటున్న ఓటర్ల వివరాలు సేకరించి వారికి ఫోన్లు చేసి ఎన్నికల రోజు ఓట్లు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేశారు, ఇదిలా ఉండగా పలువురిని సర్పంచ్ బరిలో దింపి వారికి మద్దతు తెలపడమే కాకుండా ఆర్థికంగా సహాయం అందించేందుకు కూడా దేశ విదేశాల్లో ఉంటున్న కొందరు డిసైడ్ కావడంతో అభ్యర్థి గెలుపు కోసం అన్ని విధాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తు న్నారు, ఎన్నికల సందర్భంగా దేశ విదేశాలతో పాటు పట్టణాల్లో ఉన్న వారు తమ ఓటు వినియోగించుకునేందుకు ప్రయాణ టికెట్ ఖర్చులను భరించి వారికి టికెట్ బుక్ చేసుకున్నారు, ముఖాముఖిగా ,, త్రిముఖ పోటీ జరిగే సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల లో తమ బలాన్ని నిరూపించుకునేందుకు వారు తెర వెనుక ఉండి గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు, ఎట్టి పరిస్థితుల్లో సువర్ణ అవకాశాన్ని వదులు కోవద్దని ఎన్నికలకు ఎంత ఖర్చైనా వెనకాడేది లేదని కూడా నిర్ణయించుకున్నట్లు తెలిసింది, దీంతో పల్లెలన్నీ ఒక్కసారిగా ఎన్నికల వాతావరణంతో వేడెక్కాయి, సర్పంచ్ పదవికి ఈసారి మరింత డిమాండ్ పెరగడంతో, ఎలాగైనా ఒక్క ఓటును కూడా వదులుకోవద్దని, పోటీ చేసే అభ్యర్థులు తమ అనుకూల వ్యక్తులను ఎక్కడున్నా పిలిపించు కోవడంతో వారంతా పల్లెబాట పడుతున్నారు, పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది,

# నిరుపేద విద్యార్థులకు కల్పతరువు అక్షయ పాఠశాల

### పదవ తరగతి వరకు ఉచిత విద్య

### కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ఔదార్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** నిరుపేద విద్యార్థులకు అపనస్తాలను అందిస్తూ వారి పాలిట కల్పతరువుగా నిలుస్తుంది మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తూ విద్యార్థులను విద్యారంగంలో రాణించేలా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నారు ఇప్పటికే పాఠశాలలో తల్లిదండ్రులు లేని వారికి ,తల్లి లేదా తండ్రి లేని వారికి 16 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారు ఈ నేపథ్యంలో ఆర్నకొండ గ్రామానికి చెందిన దూస పవన్ కుమార్ అదే గ్రామానికి చెందిన చీకట్లో మహేందర్ రాగంపేటకు చెందిన కుక్కలస్వామి కమ్మర్ఖాన్ పేటకు చెందిన గూడా లక్ష్మి లో మృతి చెందడంతో వారి పిల్లలకు పదో తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు తెలిపారు నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వారికి చేయూతనివ్వాలని సంకల్పంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది జిల్లా రాష్ట్ర స్థాయిలలో గుర్తింపు పొందిన దాఖలాలు కూడా ఎన్నో ఉన్నాయి

# అగ్ని ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ



**మల్యాల, ప్రభాత వార్త**

కొండగట్టులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో దుకాణాలు పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులను సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యేలు బొడిగ శోభ, సుద్దాల దేవయ్య లు పరామర్శించారు, ఈ సందర్భంగా సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను సంఘటనకు గల కారణాలను తెలుసుకొని వారిని ఓదార్చారు, ఆంధ్ర మాట్లాడుతూ సకాలంలో సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్లు రాకపోవడం వలన భారీ నష్టం జరిగిందని, ప్రభుత్వం నిర్లక్ష్యం ఇందుకు కారణమన్నారు, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన బాధితు లకు నష్టపరిహారం చెల్లించాలని, చెల్లింపులకు అలసత్వం చేయకుండా వారికి అండగా నిలవాలని అన్నారు, సంఘటనకు బాధ్యులైన శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, కటకం లత, సామమహిపాల్ రెడ్డి, పొన్నంటి రమేష్, గౌతమ్, పులి సంకీర్ట్ కటకం హర్షవర్ధన్ పాల్గొన్నారు

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన

**చొప్పదండి ప్రభాతవార్త,** ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన అన్నారు ఈ మేరకు సోమ వారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు ఎయిడ్స్ వ్యాధికి దూరంగా ఉండాలని సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఎయిడ్స్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ ఎం వెంకటస్వామి సూపర్వైజర్లు జి శ్రీదేవి జాకీర్ హుస్సేన్ పలువురు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు



# వివేకానంద విగ్రహం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు

### ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు అన్ని దిశలలో ప్లేట్ డిటెక్టివ్ సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సీసీ కెమెరాల ఏర్పాటుకు స్క్రాప్ షాప్ యజమానులు బొడిగ సంపత్ బొడిగ గంగయ్య చెట్టుపల్లి శివ లు 60 వేల సాకారాన్ని అందజేశారని తెలిపారు వారం రోజుల్లో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు దీనివలన దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సులభతరం అవుతుందని అన్నారు అన్ని గ్రామాలలో కూడా ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు తమ సహకారాన్ని అందించాలని కోరారు ఈ సందర్భంగా దాతలను ప్రత్యేకంగా అభినందించారు

# చొప్పదండి వార్త

# రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

**మల్యాల, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు మల్యాల మండలంలోని తాటి పెల్లి గురుకుల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఈ నెల 2వ నుంచి 4వ వరకు నల్గొండ జిల్లాలోని హాలియా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాఠశాలకు చెందిన విద్యార్థినులు హారిక, యశస్వినీ, తేజస్విని, నిత్యశ్రీ, చందన లు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మానస, పి. ఇ. టీటి. మధు లిక లు తెలిపారు. ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు వివరించారు. కాగా విద్యార్థినిలను ఉపాధ్యాయులు అభినందించారు.

# కొండగట్టు బాధితులను ఆదుకోవాలని సీఎం ని కలిసిన మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, ప్రభాత వార్త** మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు దిగువ ప్రాంతంలో రెండు రోజుల క్రితం జరిగిన భారీ అగ్ని ప్రమాదం పట్ల రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పరిస్థితిని వివరించారు,, ఈ సందర్భంగా కొండగట్టులో అర్ధరాత్రి సంబంధించిన అగ్ని ప్రమాదం లో నిరుపేద కుటుంబాలకు చెందిన దుకాణాలు కాలిపోయిన దాని గురించి సీఎంకు వివరించారు, అంతేకాకుండా జరిగిన సంఘటన లో పలువురి దుకాణాలలో ఆస్తి నష్టం జరిగి పేద కుటుంబాలు పలువురు కట్టుబట్టలతో మిగిలారని ముఖ్యమంత్రికి వివరించారు, అగ్ని ప్రమాద సంఘటనలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరుతూ, సీఎంకు ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు,

# గుమ్లాపూర్ ఎనిమిదో వార్డ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో ఎనిమిదో వార్డు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మేరకు గ్రామానికి చెందిన కనకం రేఖ శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు ఎన్నిక కు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

వేములవాడ వార్త

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

**చందుర్తి ఎస్సై రమేష్ చందుర్తి ప్రభాతవార్త**

అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని, శాంతియుత వాతావరణం లో పంచాయతీ ఎన్నికలు జరిగేలా సహకరించాలని , శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, కమ్యూనిటీ కాంటాక్ట్ ( మీకోసం పోలీస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రశాంతత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాల నేరాల నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఏపీకే యాప్‌ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయన్నారు, ఫోన్ ద్వారా ఓటీపీ లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్‌ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు, యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని కోరారు, గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో అలజడి సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి కేసును నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్య వైద్యాధికారిని కృష్ణవేణి

చందుర్తి డిసెంబర్ 1 ప్రభాతవార్త మహమ్మారి ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని చందుర్తి అదనపు వైద్యాధికారిని కృష్ణవేణి అన్నారు, ప్రపంచ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోక కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధిని అరికట్టేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రస్తుతం మార్పులతో ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పట్టిందని దీనికి అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ఆంజనేయులు, రాజేందర్ సూపర్వైజర్లు కౌసల్య, విజయరాణి సిబ్బంది మమత, రజిని, సృజన, మహేందర్ రెడ్డి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త .**

.కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ..రాజన్న జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు గుడ్ల మైసయ్య సుమారు 20 మందితో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో



మండల అధ్యకులు వాకులభరణం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సాయినేని కర్ణాకర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం మల్లేశం, గంగ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**చందుర్తి డిసెంబర్ 1 ప్రభాతవార్త**



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు, డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలను చందుర్తి ప్రెస్ క్లబ్ ముందు ప్రెస్ క్లబ్ కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ సీనియర్ పాత్రికేయులు గడ్డం తిరుపతి రెడ్డి, రాచర్ల రాజు తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు తోడ్పడాలని యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పొంచే ట్టి మహేష్, గోలి నరేష్, బత్తుల ఉదయ్, దేశవేని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ హరిత విద్యా రేటింగ్ సాధించిన మర్రిగడ్డ పాఠశా

**చందుర్థి: ప్రభాతవార్త**



చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాలలో పరిశుభ్రత విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో జిల్లా స్థాయి ఇత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా సోమవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఎస్ హెచ్ వి ఆర్ జాతీయ స్థాయిలో 202526 సంవత్సరమునకు "స్వచ్ఛ హరిత విద్యాలయ" రేటింగ్ కార్యక్రమంలో 650 పాఠశాలలు పాల్గొన్నాయి, ఇందులో అత్యధిక స్కోర్ పొందినటువంటి ప్రాథమిక పాఠశాలలు 4, ఉన్నత పాఠశాలలు నాలుగింటిని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది. కేటగిరి 1 (1 నుండి 8వ తరగతి వరకు) నుండి "5 స్టార్ రేటింగ్" పొంది "ప్రాథమిక పాఠశాల మర్రిగడ్డ రాష్ట్ర స్థాయికి ఎన్నికయింది . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు, రాష్ట్రస్థాయిలో మర్రిగడ్డ పాఠశాల ఎంపికైనందుకు మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

## రుద్రంగి పటేలే యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక




**రుద్రంగి ప్రభాత వార్త:**

రుద్రంగి మండల కేంద్రంలో పటేలేయూత్ నూతన కార్యవర్గంను సోమవారం సంఘ సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. పటేల యూత్‌అధ్యక్షుడిగా కోల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పళ్ళికొండ చింటూ, ప్రధాన కార్యదరిర్శులుగా కోల నరేష్, ఎర్రం అరవింద్, కోశాధికారిగా పళ్ళికొండ వినయ్ నుఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో పటేల్స్ యూత్ సంఘంఅభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్స్ యూత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో జిల్లా చెక్ పోస్టు వద్ద ప్రభుత్వ విప్ వాహనాన్ని తనిఖీ

**రుద్రంగి ప్రభాత వార్త:**



రాష్ట్ర ఎన్నికల నింబంధనల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా సరిహద్దు చెక్ పోస్టు వద్ద అధికారులు సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాన్వయ్ను ఆపి వాహనాలను తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలోప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని అధికారులు తెలిపారు.

## యాదవ సంఘం అధ్యక్షునిగా ఆసరి దేవరాజ్ యాదవ్

**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ యాదవ సంఘం సోమవారం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆసరి దేవరాజ్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్యాషియర్ గా ఆసరి వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా ఆసరి లక్ష్మయ్య, మూడికే లక్ష్మీ మ్రాజం లను ఎన్నుకున్నారు. సంఘ సమస్యల పరిష్కారానికి, యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఆసరి రాజ్ కుమార్, మూడుకే మల్లయ్య, కొమ్ము ఎల్లయ్య, ఆసరి ఎల్లయ్య, ఆసరి శ్రీనివాస్, గంగుల ప్రశాంత్, లక్ష్మణ్ ,దేవయ్య, రాజయ్య సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు నిరక్ష్యం. రైతుకు నష్టం.

**. కోనరావుపేట ప్రభాతవార్త**

ఆరుగల్లు శ్రమించే రైతన్నకు అన్ని కష్టాలు కోసిన పంట కొనుగోలు కేంద్రంలో పోస్తే ఐకెపి కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిరక్ష ్యంతో అడవి జంతువులు తీవ్ర నష్టం చేసిన సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో ఐకెపి కొనుగోలు కేంద్రంలో ముధం నవీన్ రైతు దాన్యం అమ్మకానికి పోయడం జరిగింది కానీ కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిరక్ష ్యంతో రాత్రిలో ధాన్యం కుప్పలకు భద్రత కల్పించకుండా వదిలేయడంతో ఆదివారం రాత్రి అడవి పందులు రైతు ధాన్యం కుప్పలను పాడుచేస్తూ తీవ్ర నష్టం వాటిల్లింది భద్రత కల్పించకుండా వదిలేయడంతో రోజు చీకటి సమయంలో అడవి పందులు కోతులు ధాన్యం కుప్పలను పాడు చేస్తూ పరదాలను చింపివేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు స్పందించి త్వరగా అమ్మకానికి చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## బీఆర్ఎస్ లో చేరిక కోనరావు

**పేటరూరల్ ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బొల్లారం తిరుపతి బీఆర్ఎస్ పార్టీలో చేరగా మండలాధ్యక్షుడు మల్లెల దేవయ్య పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. బొల్లారం తిరుపతి బిజెపి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా అదే పార్టీ నుంచి మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ వేయడంతో పార్టీలో తనకు సరైన మద్దతు లేదని బీఆర్ఎస్ పార్టీలో చేరి సర్పంచ్ గా పోటీ చేస్తున్నాడు. ప్రజా సేవే లక్ష ్యంగా నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరె మహేందర్, ఉత్తెం శ్రీనివాస్, దేవయ్య గౌడ్, నారాయణ,

## కుక్కకాటుతో ఒకరికి గాయాలు దాడిలో లేగ దూడ మృతి.

**ప్రభాత వార్త కోనరావుపేకోనరావుపేట**

మండలకేంద్రానికి చెందిన కోలకాని ముత్తయ్య అనే వ్యక్తికి కుక్క కాటు వేయడంతో గాయాలయ్యాయి. వ్యవసాయ పనుల నిమిత్తం వెళుతుండగా కుక్క కాటు వేయడంతో. వెంటనే ఆయనను కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లి చికిత్స చేశారు నిమ్మపల్లి గ్రామానికి చెందిన అనుముల మహేందర్ కు చెందిన లేగ దూడను కుక్కలు కొరికి చంపివేశాయి. దీంతో రైతుకు సుమారు 20వేల నష్టం ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**చందుర్తి ప్రభాతవార్త చందుర్తి**

మండలంలో మర్రిగడ్డ, మల్యాల, తిమ్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో మర్రిగడ్డ, తిమ్మాపూర్, మూడపల్లి, అనంతపల్లి అశీ రెడ్డిపల్లి, జోగాపూర్, ఎన్గల్ రామన్నపేట, చందుర్థి, మల్యాల , చెరువుకుంటపల్లె, మూడపల్లి, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం ఉదయం 9:00 నుండి మధ్యహ్నాం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆకెనపల్లిలో సర్పంచ్‌గా స్రవంతి నామినేషన్

.. గోదావరిఖని, ప్రభాతవార్త: ...



. ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ పదవికి గాదె స్రవంతి–సుధాకర్ దంపతులు ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్–మనాలి ఠాకూర్ దంపతుల ఆశీర్వాదాలతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీగా తరలి వచ్చి ర్యాలీ నిర్వహించారు. సుమారు 300 మంది గ్రామస్థులు పాల్గొనడంతో నామినేషన్ కార్యక్రమం గ్రామంలో ఉద్వేగభరితంగా జరిగింది. అభ్యర్థి స్రవంతి మాట్లాడుతూ, "ప్రజల బలం–ప్రజల ఆశీర్వాదాలతోనే నామినేషన్ దాఖలు చేశాను. ఆకెనపల్లి అభివృద్ధే నా లక్ష్యం. ఎవరికైనా సమస్య ఉన్నా వెంటనే స్పందిస్తాను. మీ ఆశీర్వాదాలతో భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరుతున్నాన్న అని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "గాదె స్రవంతి–సుధాకర్ దంపతులు సామాజిక కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రజా సమస్యలు అర్థం చేసుకుని పరిష్కారం చూపగలిగే నాయకులు వీరే. డిసెంబర్ 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తాం అని ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్కలపల్లిలో సర్పంచ్ రేసులో వడ్లకొండ వెన్నెల

.. గోదావరిఖని, ప్రభాతవార్త:




....ఎల్కలపల్లి గ్రామపంచాయతి: ఎల్కలపల్లి సర్పంచ్ ఎన్నికల్లో ఈసారి కొత్త దిశ కనిపిస్తోంది. చదువుకుని ఉద్యోగం రాక నిరుత్సాహపడకుండా, గ్రామ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో వడ్లకొండ వెన్నెల సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. కులాంతర వివాహం చేసి సామాజిక అడ్డంకులను చెరిపేసిన వెన్నెలమహేందర్ "గ్రామ యువత చదువుతో పాటు గ్రామాభివృద్ధికి ఎలా తోడ్పడాలన్నదానిపై ఆలోచించాల్థి అనే సందేశంతో రాజకీయ రంగంలోకి వచ్చారు. నిరుద్యోగులు, మహిళలు, రైతుల సమస్యలను దగ్గరగా చూసిన వెన్నెల, ప్రజాప్రతినిధిగా గ్రామం కోసం పనిచేయాలని సంకల్పించారు. గ్రామంలో యువత, మహిళలు, విద్యావంతుల నుంచి వెన్నెలకు మంచి స్పందన లభిస్తోంది. అభిలాషలకంటే అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న వెన్నెల అభ్యర్థిత్వంతో ఎల్కలపల్లి ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది.

## కరాటే పోటీల్లో మెరిసిన విద్యార్థులు



... గోదావరిఖని, ప్రభాతవార్త: .

... జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి శనివారం అభినందించారు. బసంత్‌నగర్‌లోని తన నివాసంలో విద్యార్థులను కలుసుకున్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్‌జిఎఫ్ పోటీల్లో స్టేట్ సెలక్షన్ సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా శ్లాఘించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్, డ్రాగన్ షాడోకాన్ కరాటే క్లబ్ విద్యార్థి జయ సాయి చరణ్ జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు నరహరి మెడల్ వేసి అభినందించారు. అలాగే సిల్వర్, గోల్డ్ మెడల్స్ సాధించిన సహస్ర, అయాన్స్, టింగు సాయి వైష్ణవి, తన్వి, కృష్ణ స్పందనలను కూడా మెడల్స్ వేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరికి శిక్షణ అందించిన కరాటే మాస్టర్ పసునూటి చందును నరహరి ప్రత్యేకంగా అభినందించారు. "ఇంకా ఉన్నత స్థాయిలో మెరుస్తారని నమ్ముతున్నా.. క్రమశిక్షణ, శ్రమ ఉంటే ప్రతి విద్యార్థి పెద్ద విజయాలు సాధిస్తాడ్థు అని నరహరి పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు మధు శ్రీలక్ష్మి,

## నామినేషన్ల విత్ డ్రా కోసం నానా తిప్పలు
## నేడు రేపు నామినేషన్ ఉపసంహరణ

మంథని ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికలో భాగంగా నేడు రేపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండటంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు పోటీగా ఉన్న వారిని ఉపసంహరించుకోవడం కోసం నానా తిప్పలు పడుతున్నారు. సర్పంచ్ గా నామినేషన్ వేసిన వారు తమ పైన పోటీకి నామినేషన్ వేసిన వారిని బ్రతిమిలాడు కుంటు అవసరమైతే ఇతర ప్రలోభాల ఆశ చూపెట్టి వారిని నామినేషన్ నుండి ఉపసంహరించుకునే విధంగా చూస్తున్నారు. అదేవిధంగా వార్డు సభ్యులు సైతం వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం రాజకీయంగా ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని భావించిన పలువురు నామినేషన్ వేసిన అభ్యర్థులు తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకుని ఉన్నారు. మరి కొందరు గ్రామంలో లేకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మరి కొంతమంది డబ్బుల కోసం నామినేషన్ వేసిన వారు ఉండటంతో వారు ఉపసంహరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. నామినేషన్ నేడు రేపు ఉండటంతో గ్రామాల్లో నామినేషన్ వేసిన వారు కాంప్రమైజ్ కోసం చర్చల్లో నిమగ్న మైపోయారు.

## మంథని తహసిల్దార్ గా మహమ్మద్ అరీఫ్ ఓద్దీన్

మంథని ప్రభాతవార్త:



మంథని తాసిల్దార్ గా మహమ్మద్ అరీఫ్ ఓద్దీన్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మంథని తాసిల్దారుగా విధులు నిర్వహించిన కుమారస్వామి యాదవ్ కలెక్టరేట్ సి సెక్షన్ కు బదిలీ కాగా పెద్దపల్లి కలెక్టరేట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఆరీఫ్ ఓద్దీన్ ను మంథని తాసిల్దార్ బదిలీ చేస్తూ జిల్లా పరిపాలన అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
## గుంజపడుగు రచ్చపల్లి పోలింగ్ కేంద్రాలు తనిఖీ



మంథని రూరల్ ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికలను నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ సోమవారం మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజపడుగు, రచ్చపల్లి గ్రామాల లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి శాంతిభద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ప్రజలు భయభ్రాంతి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి, పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగించుకునేలా పోలీస్ తరుపున అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని చట్టవ్యతిరేక చర్యలు ఎవరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ తెలిపారు. స్థానిక ప్రజలకు, అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంథని సిఐ బి రాజు , మంథని ఎస్ ఐ రమేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఈతచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సంతోష్ గౌడ్ అనే గీతకార్మికుడు ఆదివారం సాయంత్రం ఈత చెట్టు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారీ క్రింద పడిపోవడంతో చెయ్యి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన సంతోష్ గౌడ్ ను మంథని ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని రేని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈత చెట్టు గీస్తు ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాల పాలైన సంతోష్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని మల్లేపల్లి గీత కార్మిక సంఘం నాయకులు వేడుకుంటున్నారు.

## పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండి ప్రకాష్

మంథని ప్రభాతవార్త :



పెద్దపల్లి కలెక్టరేట్ పరిపాలన అధికారిగా సోమవారం బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## మంథని లో గీతా జయంతి ఉత్సవం

మంథని ప్రభాతవార్త:



గీత జయంతిని పురస్కరించుకొని సోమవారం మంథని లో ఘనంగా హిందూ బంధువులు అందరి సమక్షంలో భగవద్గీత ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి భగవద్గీతా పుస్తకములు అందించారు. మంథని లోని ప్రతి ఇంటికి భగవద్గీత చేరాలి అని సంకల్పం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా మంథని విశ్వ హిందూపరిషత్ ప్రకండ ఉపాధ్యక్షులు. రావుల సతీష్ ప్రధాన కార్యదర్శి. బత్తుల సత్యనారాయణ. సత్సంగ ప్రముక. రాజమోళి గౌడ్. మట్ మందిర్ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా ప్రచార ప్రముక తూర్పాటి రాము, మాతృ శక్తి అధ్యక్షులు రావికంటి రేణుక. సభ్యులు. గుండా శ్రీనివాస్ బొడ్డు వెంకటేష్ బెజ్జంకి డిగెంబర్. బండారి ప్రసాద్. వడ్ల కొండ శ్రావణ్. తదితరులు పాల్గొన్నారు

యూసుఫ్, బొంకూరి పవన్ కుమార్ సాయి, ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, పానుగంటి రాజలింగం, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అదనపు సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా జయంతి సందర్భంగా శ్రీకృష్ణ భగవానునికి అభిషేకం

. ధర్మపురి,ప్రభాతవార్త.

గీతా జయంతి సందర్భంగా మండలంలోని తీగలు ధర్మారం గ్రామంలో శ్రీకృష్ణ గీతాశ్రమంలో సోమవారం శ్రీకృష్ణ భగవానునికి అభిషేకం నిర్వహించారు. అలాగే గోపూజ, తులసి పూజ, ద్వజారోహణం, భగవద్గీత పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజ్ఞం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గీతాశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జంగిల్ ప్రభాకర్, వేముల రాం రెడ్డి, గంధం రమేష్, మల్లన్న, సుధాకర్ రెడ్డి, రామన్న, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మండలంలో మొత్తం ఓటర్లు 35869

**అధిక ఓటర్లు ఉన్న గ్రామం బతికపెల్లి**

**తక్కువ ఓటర్లు ఉన్న గ్రామం మ్యాకవెంకయ్య పల్లి**

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలో 23 గ్రామాలలో 35869 ఓటర్లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. మండలంలోని బత్కేపల్లి గ్రామంలో 4559 , పెగడపల్లిలో 3887, మద్దులపల్లి లో 2526, నంచర్లలో 2347, సుద్దపల్లిలో 2268, అయితుపల్లిలో 2030, నందగిరిలో 1951, నామాపూర్ 1797, వెంగలాయిపేటలో 1529, లింగాపూర్ లో 1481, రాములపల్లిలో 1448, ఆరవెల్లిలో 1349, ఎల్లాపూర్ లో 1175, దోమలకుంటలో 1135, రాజారాం పల్లిలో 905, లేగలమర్రి లో 894, ఏడుమో టల పల్లిలో 860, కీచులాటపల్లిలో 815, దేవి కుండలో 694, శాలపల్లిలో 574, నర్సింహుని పేటలో 563, రామ్ భద్రుని పల్లిలో 549, మ్యాకవెంకయ్య పల్లి లో 533 ఓటర్లు ఉన్నారు. అత్యధిక ఓటర్లు బతిక పెల్లి గ్రామంలో 4559 , తక్కువ ఓటర్లు మ్యాక వెంకయ్య పల్లి గ్రామంలో 533 ఓటర్లు ఉన్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 35869 ఉండగా ఇందులో మహిళలు 18569, పురుషులు 17351 ఓటర్లుగా ఉన్నారు. సర్పంచు అభ్యర్థుల భవితవ్యం ఆయా గ్రామాల ఓటర్ల చేతిలో ఉన్నది.

# గొల్లపల్లి మండలంలోని నామినేషన్ల కేంద్రాలు

. గొల్లపల్లి, ప్రభాతవార్త :

సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల లో సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి మూడవ విడత నిర్వహించనున్న ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మండలంలోని 27 గ్రామ పంచాయతీల ను ఆరు కస్టర్లుగా విభజించి నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు సర్పంచ్, వార్డు సభ్యులకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ అధికారి నీలగిరి రవీందర్ రావు తెలిపారు. మండల పరిధిలో ఏర్పాటుచేసిన క్లస్టర్ల వివరాలు గొల్లపల్లి క్లస్టర్ పరిధిలో 1) గొల్లపల్లి, 2) గోవిందు పల్లె, 3) రాపల్లి. రాఘవపట్నం క్లస్టర్ పరిధిలో 1) రాఘవపట్నం, 2) గంగాదేవి పల్లె, 3) 4)అగ్గిమల్ల, 5) గుంజపడుగు. తిరుమలాపూర్ (పిడి )క్లస్టర్ పరిధిలో 1) తిరుమలాపూర్ పిడి, 2) ఆత్మకూర్, 3) దమ్మన్నపేట, 4) లక్ష్మీ పూర్, 5) రంగదామినిపల్లి. చిలువకోడూర్ క్లస్టర్ పరిధిలో 1) చిల్వాకోడూర్, 2) చందోలి, 3) దట్నూర్ ,4)భీమ్ రాజు పల్లి, 5) అబ్బాపూర్. వెనుగుమట్ల క్లస్టర్ పరిధిలో 1) వెనుగుమట్ల, 2) బొంకూరు, 3) లోత్తునూరు ,4) ఇబ్రాజుపల్లి. ఇబ్రహీం నగర్ (శ్రీరాములపల్లి) క్లస్టర్ పరిధిలో 1)ఇబ్రహీం నగర్, 2)బీబీ రాజు పల్లి, 3) శంకర్రావుపేట, 4) తిరుమలాపూర్ (ఎం), 5)వెంగలాపూర్, 6) నందిపల్లె లకు కెంటాయించిన క్లస్టర్ల పరిధిలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి నీలగిరి రవీంద్రరావు తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేసేవారు సంబంధిత క్లస్టర్ పరిధిలో నామినేషన్లు దాఖలు చేయాలన్నారు.

# ఎనిమిది నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు

పెగడపల్లి, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడో విడతలో జరిగే 23 గ్రామ సర్పంచ్ , 216 వార్డు స్థానాలకు జరిగే ఎన్నికలకు నామినేషన్ వేయుటకై ఎనిమిది నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పెగడపల్లి ఎంపీడీవో ప్రేమ్ సాగర్ సోమవారం తెలిపారు. పెగడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏడుమో టలపల్లి, వెంగ లాయిపేట, పెగడపల్లి, గ్రామపంచాయతీ కార్యాలయం నందగిరి లో ఐతుపల్లి, నందగిరి, గ్రామపంచాయతీ కార్యాలయం మ్యాకవెంకయ్య పల్లి లో నరసింహుని పేట, కీచులాటపల్లి, నామాపూర్, మ్యాక వెంకయ్య పల్లి, గ్రామపంచాయతీ కార్యాలయం ఎల్లాపూర్ లో రాజారాం పల్లి, రామ్ భద్రుని పల్లి, ల్యాగలమర్రి, ఎల్లాపూర్, గ్రామపంచాయతీ కార్యాలయం ఆరవెల్లి లో దోమలకుంట, మద్దులపల్లి, ఆరవెల్లి, గ్రామపంచాయతీ కార్యాలయం నంచర్లలో రాములపల్లి, దేవి కొండ, నంచర్ల, గ్రామపంచాయతీ కార్యాలయం బతికపల్లిలో బతికపల్లి, గ్రామపంచాయతీ కార్యాలయం లింగాపూర్ శా లపల్లి, లింగాపూర్, సుద్ద పెల్లి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు ఈనెల 3 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# ఎయిడ్స్ చిత్రాల ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన సంగీతం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవా

ఎయిడ్స్ చిత్రాల ఎగ్జిబిషన్ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక సృజన్ పిల్లల ఆసుపత్రిలో ఎయిడ్స్ పోస్టర్ ను డి సి సి ప్రెసిడెంట్ సంగీతం శ్రీనివాస్ కవితలనూ తయారుచేసిన ఎయిడ్స్ చిత్రాల ఎగ్జిబిషన్ నూ ప్రారంభించారు. డాక్టర్ కందేపి రాణీప్రసాద్ బాలసాహితీ వేత్తనే కాకుండా తన చిత్రాల ద్వారా హెల్త్ సైన్స్ ను ప్రజలలోకి తీసుకు వెళ్లడానికి కృషి చేస్తున్నారు. ఆసుపత్రి వ్యర్థాలతో వైరస్, బాక్టీరియాల బొమ్మలు తయారుచేసి ఆసుపత్రికి వచ్చే పిల్లలకు అందుబాటులో పెడుతున్నారు. ఆసుపత్రి పరికరాలకు, శరీర అవయవాలకు, వైద్య పరీక్షలకూ పొడుపు కథలు రాసి జాతీయ రికార్డులను సొంతం చేసుకున్నారు. హెచ్ఐవి వైరస్ నూ రాణీప్రసాద్ వంటింటి సామాన్లతో అంటే పప్పు దినుసులతో అద్భుతంగా సృష్టించారు. "వైరస్ లు, బాక్టీరియాలను చిత్రపటంలో రాణీప్రసాద్ చిత్రకళను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ చిత్రాలు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఆసుపత్రి చైర్మన్ డా.. కందేపి ప్రసాదరావు, శిశు వైద్య నిపుణులు డా.. కె. స్వాప్నిక్ సింధూర్, హాస్పిటల్ మేనేజర్ కె. సృజన్ సింధూర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి పట్టణానికి చెందిన కొనపర్తి లక్ష్మి మ్మ అనే మహిళ అనారోగ్యంతో చనిపోగా ఆమె కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు రామ్ సుధాకర్ రావు సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. లక్ష్మీ మ్మ భర్త కూలి పని చేసుకుంటూ భార్య, ఇద్దరు కూతుళ్లను పోషిస్తుండగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా లక్ష్మి మ్మ మరణించడంతో ఇబ్బందులు పడుతున్న సదరు బాధిత కుటుంబానికి సాయం అందించాలని భావించిన రాం సుధాకర్ రావు తనవంతు సాయంగా రూ.10 వేలను స్థానిక బిజెపి నాయకులకు పంపించగా, వాటిని వారు లక్ష్మి మ్మ కూతుళ్లకు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, పోగుల గుండయ్య, గడిపల్లి రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు 67 నామినేషన్లు దాఖలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆయా గ్రామాల్లో రెండో రోజు సర్పంచ్ అభ్యర్థులు 67 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి సోమవారం తెలిపారు. అంతే కాకుండా మండలములో294 వార్డులుండగా, 235 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. గ్రామాల్లో మొదటి రోజు నత్త నడకన సాగిన నామినేషన్ ల పర్వం రెండో రోజు పుంజుకున్నాయి. అయితే రెండో విడతలో జరిగే నామినేషన్ల పర్వానికి ఇంకా మంగళవారం ఒక రోజు మాత్రమే మిగిలి ఉంది. రెండు రోజుల్లో 105 మంది సర్పంచు అభ్యర్థులు, 281మంది వార్డు సభ్యులు నామినేషన్లు వేశారు.

# కొనుగోలు నిర్లక్ష్యం రైతుకు నష్టం..

కోనరావుపేట ప్రభాతవార్త

ఆరుగాల్లు శ్రమించే రైతన్నకు అన్ని కష్టాలు కోసిన పంట కొనుగోలు కేంద్రంలో పోస్తే ఐకెపి కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యంతో అడవి జంతువులు తీవ్ర నష్టం చేసిన సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో ఐకెపి కొనుగోలు కేంద్రంలో ముద్దాం నవీన్ రైతు ధాన్యం అమ్ముకానికి పోయడం జరిగింది కానీ కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యంతో రాత్రిలో ధాన్యం కుప్పలకు భద్రత కల్పించకుండా వదిలేయడంతో ఆదివారం రాత్రి అడవి పందులు రైతు ధాన్యం కుప్పలను పాడుచేస్తూ తీవ్ర నష్టం వాటిల్లింది భద్రత కల్పించకుండా వదిలేయడంతో రోజు చీకటి సమయంలో అడవి పందులు కోతులు ధాన్యం కుప్పలను పాడు చేస్తూ పరదాలను చింపివేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# పెద్దమ్మ చెక్ పోస్ట్ డిఎస్పీ ఆకస్మిక తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త



:పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ చెక్ పోస్ట్ ను సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహన తనిఖీలు నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పర్యవేక్షి ంచారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి రీత్యా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డిఎస్పీ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 31వరకు పోలీస్ యాక్ట్ అమలు

ఇల్లంతకుంట, ప్రభాతవా



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం డిసెంబర్1వ తేది నుండి 31వరకు పాటు పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని స్థానిక ఎస్ ఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డి.జే వినియోగించరాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. మండల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల

## మద్యం షాపులకు స్థానిక ఎన్నికల కిక్కు..

# తెరుచుకున్న కొత్త మద్యం దుకాణాలు..

### గల్లీ.. గల్లీన వెలుస్తున్న బెల్ట్ షాపులు..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం అధికార పగ్గాలు చేపట్టిన రాష్ట్ర అబ్కారీశాఖ రాబడి 2025 డిసెంబర్ 1నుండే మొదలైంది. స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా మోగడం.. మొదటి విడుత నామినేషన్లు పూర్తయ్యే సమయానికి పాత మద్యం షాపుల టెండర్ల లైసెన్సులు నవంబర్ 30వ తేది పరిసమాప్తం అయిింది. టెండర్‌ల ప్రక్రియలో కరీంనగర్ జిల్లాలో 190 మద్యం షాపులను టెండర్లలో చేజిక్కించుకున్న యాజమాన్యాలు డిసెంబర్ 1వ తేది అర్ధరాత్రి నుండే కొత్త షాపుల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఏకదశి శుభదినం కావడంతో కొత్త షాపుల యాజామాన్యాలు దాదాపుగా ఈ రోజే పూజలు నిర్వహించి షాపులను ప్రారంభించారు. అప్పటికే నామినేషన్ల పర్వం పూర్తి చేసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో మద్యం దుకాణాలలో ఎన్నికలలో పోటి చేస్తున్న అభ్యర్థులు అవసరానికి తగ్గ మద్యాన్ని కొనుగోలు చేసుకుని రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకున్నట్లు గ్రామాలలో ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ స్థానిక ఎన్నికలలో మద్యం కిక్కు.. గ్రామీణ ఓటర్లపై ఎంతో ప్రభావం చూపనుంది. రేపు బుధవారం నుండి రెండోవ దశ నామినేషన్ల పర్వం ప్రారంభం కానుండడం, స్థానిక ఎన్నికలకు సరిగ్గా పది రోజుల సమయం ఉండడంతో కొత్తగా షాపులు దక్కించుకున్న యాజమాన్యాలు పెద్ద మొత్తంలో అబ్కారీ శాఖ నిబంధనలకు లోబడి అన్ని రకాల సరుకును కొనుగోలు చేసి మొదటి నెలలోనే భారీగా అమ్మకాలు జరిపి, లాభాలు గడించాలనే ధీమాతో బ్రాండి షాపులను విద్యుత్ దీపాల మెరిమిట్లతో సర్వంగా సుందరంగా అలంకరిస్తున్నారు. రానున్న 15రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలకు జోరు అందుకోవడంతో గ్రామాలలో మద్యం ఏరులైపారనున్నట్లు మద్యం ప్రియులు చెబుతున్నారు. వైన్ షాపులకు లిక్కర్ సరఫరాను పెంచేందుకు అబ్కారీ శాఖ అధికార యంత్రాంగం ఇప్పటికే శ్రీకారం చుట్టింది.

**అందుబాటులోకి మద్యం కొత్త బ్రాండ్లు..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అబ్కారీ శాఖ ద్వారా 2026 ఆర్థిక సంవత్సరంలో 28వేల కోట్ల రూపాయల ఆదాయం సాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. కొద్ది రోజుల్లో రాష్ట్రంలోకి సరికొత్త బ్రాండ్ల రూపంలో మద్యం రాష్ట్రంలోకి రానుంది. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ కంపెనీల నుంచి ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు వందలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సూక్ష్మంగా పరిశీలిస్తుంది. రాష్ట్రంలో మద్యం కొత్త బ్రాండ్లను అనుమతించడం వల్ల ఆదాయం పెరుగుతుందని, అబ్కారీ శాఖ అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఎదిఏమైనప్పటికి రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పగ్గాలు చేపట్టే నాటికి 2024-25 అబ్కారీ ఆర్థిక సంవత్సరం రావల్సిన దరఖాస్తుల రుసుమును అప్పటి ప్రభుత్వం అప్పటికే చేజిక్కించుకుంది. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత నిరాశ ఏర్పడినప్పటికి ఈ కొత్త సంవత్సరానికి అబ్కారీ శాఖకు టెండర్ల ప్రక్రియలో ఆశించిన దానికంటే ఆదాయం అధికంగానే వచ్చిందని చెప్పవచ్చు.

**స్థానిక ఎన్నికల్లో బెల్ట్ షాపుల హోరు.. ఓటర్లు బేజారు..**

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్న వేళ బెల్ట్‌షాపుల యాజమాన్యాలు గ్రామాలలో, పట్టణాలలో ఆరితేరిన వ్యాపారులు కావడంతో ఇప్పటికే వేలాది రూపాయల మద్యం కొనుగోళ్లు చేసి, చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో భద్రపర్చుకున్నారు. ఎన్నికల జరుగుతున్న ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అబ్కారీ శాఖ, స్థానిక పోలీస్ శాఖ సహాకారంతో బెల్ట్‌షాపులను కట్టడి చేయకపోతే వార్డు మెంబర్ మొదలుకుని సర్పంచ్ వరకు జరిగే ఎన్నికలలో మద్యం ప్రభావం ఓటింగ్‌పై అధికంగా చూపనుందని గ్రామాలలో పలు వర్గాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రాండీ షాపులు ప్రభుత్వ నిబంధనల మేరకు సమయం పాటించిన గ్రామాలలో బెల్ట్ షాపులు 24/7 విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతుండడంతో ప్రజల ఆరోగ్యంతో పాటు ఎన్నికల ఓటింగ్‌పై దీని ప్రభావం అధికంగా చూపుతుందని పోటీదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో తక్షణమే బెల్ట్‌షాపులు మూసివేయించాలని ఈ నియోజకవర్గ ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్, కొత్తపల్లి గ్రామ



పంచాయతీల్లో రెండవ విడత నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు నామినేషన్ ప్రక్రియ లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చిన వ్యక్తులకు ఇబ్బందులు కలవకుండా అన్ని పత్రాలు ఉన్నాయో లేదో చూసి వివరంగా తెలపాలని సూచించారు.

## సైన్స్ సెమినార్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఎన్ అను శ్రీ పదవ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన లో రెడ్యూసింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ అను అంశంపై సెమినార్లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించింది. బాల వైజ్ఞానిక ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలో జే వైష్ణవి పదవ తరగతి విద్యార్థిని ప్రదర్శించిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవేర్నెస్ డాల్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.పాఠశాల ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ లో అనేక రకాలైన ప్రాజెక్టులను ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి ప్రతిభనుకనబరుస్తున్నారని, గైడు ఉపాధ్యాయులైన ఎన్ కొండల్ రెడ్డి, వి. ముక్తి ప్రసాద్ లను ప్రిన్సిపాల్ అభినందించారు



## రైతు కన్నీరు తుడిచిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి..

### విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి..

### రైతు బాధ చూడలేక..

### మరో ఎద్దును కొనిచ్చిన ఎమ్మెల్యే..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన వారికి రైతుల కష్టసుఖాలు అంటే ఎంటో.. గ్రామాలలో పుట్టి పెరిగిన వారికి తెలుస్తుంది. రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో బాషబోయిన రాజేందర్ అనే రైతుకు చెందిన ఎద్దు ఒకటి విద్యుత్ షాక్‌తో సోమవారం మృతి చెందిది. ఈ సంఘటనపై రైతు రాజయ్య విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన వారు అంతగా స్పందించకపోవడంతో కలత చెందిన రైతు మానసికంగా కృంగిపోయాడు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మడిపల్లి గ్రామానికి చేరుకుని ఎద్దు చనిపోయిన రైతు రాజయ్య కుటుంబాన్ని ఆయన ఓదార్చాడు. ఒక రైతుకు రెండు ఎద్దులు ఎంత అండదండగా ఉంటాయో.. ఆ కుటుంబాన్ని ఎలా సాకుతాయో.. రైతుల స్థితిగతులు నాకు తెలుసని, ఈ సంఘటన జరగడం అంటూ రైతు రాజయ్యను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఓదార్చి, సమీప గ్రామంలో ఉన్న మరో ఎద్దును కొనుగోలు చేసి రైతు రాజయ్యకు అందజేసి, అతని కన్నీళ్లను తుడిచిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు చలించిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైన చరిత్రలో ఎద్దు ఎడ్చిన ఎవుసం.. రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడలేదని ఆయన ఆవేదనతో అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల బాదలంటే ఎమిటో తనకు తెలుసునని, ఎద్దు లేకపోతే ఎవుసాయం





ముందుకు సాగదని రాజయ్య ఎవుసాయం ఎప్పటిలాగ సాగదానికి తనవంతుగా చిన్న సహకారం అందించానని ఆయన అన్నారు. అంతటితో ఆగకుండా విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి, ప్రమాదవశాత్తు మరణించిన జంతువులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే సహాయాన్ని మడిపల్లి రైతు రాజయ్యకు తక్షణమే అందించాలని విద్యుత్ శాఖ డిఈకి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే చేసిన సహాయానికి మడిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. రాజయ్య కుటుంబం కౌశిక్‌రెడ్డికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వెంట జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఎసిఎస్ జమ్మికుంట అధ్యక్షులు పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, పోల్నేని సత్యనారాయణ, సామాజిక కార్యకర్త అంబాల ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి

గరిడేపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్న విషయాన్ని వివరిస్తూ కళాజాత బృందం కళాకారులతో ఆటపాట సాంస్క ృతిక కార్యక్రమాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఎన్నికల కోడ్ అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు



తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు కఠినతరంగా ఉంటాయని ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయన్నారు. గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని కోరారు. ప్రజలు ప్రలోభాలకు గురికా వద్దన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలను, అభ్యంతర కరమైన పోస్టులను పెట్టవద్దన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విహారం కలిగించకుండా ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ చరమండరాజు, గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, గురులింగం, సత్యం తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలో టియుఎఫ్ఐడిసి కింద మంజూరైన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాలన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు.. పట్టణంలో పాత నీటి ట్యాంకర్ కూలుస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని, నూతన వాటర్ టాంకర్ నిర్మించే వరకు త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను, ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 100శాతం వసూలు చేయాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, పాత ట్యాంక్ కూల్చివేత, నూతన ట్యాంక్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ ఎఇ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన కు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జనరంజకంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన కొనసాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో వేల్పుల మనోహర్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ ఆలువాల దామోదర్ రెడ్డి, దాసరి చంద్రశేఖర్ రెడ్డి, వంగల సత్యనారాయణ రెడ్డి, ఆలువాట రాజిరెడ్డి, వేల్పుల సతీష్, బిరుదు మల్లేశం, కంది ఓదెలు, రాపోలు శంకర్, పిండ్యాల జనార్ధన్ రెడ్డి, ఇరుమల్ల హన్మంత్, కూర భూంరెడ్డి, వేల్పుల అంజయ్య, పబ్బతి నారాయణ రెడ్డి, మరాటి లింగయ్య, ఆవునూరి జితేందర్, ఆవునూరి సుమన్, మరాటి కనుకయ్య, ఆవునూరి అజయ్, గొట్టే మల్లేశం, బొల్లం అంజయ్య , శ్రీరాల రాములు, మరాటి మహేందర్, అదెలా రవి, ఆవునూరి రాజేశం, ఆవునూరి అనిల్, బొంకురి కొమురయ్య, ఆవునూరి తిరుపతి, ఆవునూరి అరవిందు, గద్దల సతీష్‌తోపాటు 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కోమిటి రెడ్డిని బర్త్ రఫ్ చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలని అఖిల భారత యాదవ యువజన సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడారు. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండిరచారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికీ బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇలాంటి వాటికి ప్రోత్సహిస్తున్న మంత్రిని బర్త్ రఫ్ చేయాలన్నారు. మళ్లీ ఇలాంటివి ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమోళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, పాల్గొన్నారు.

## కార్డు ఉన్న వారికి మాత్రమే ఇంటి పనులు అప్పగించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాజరాజేశ్వర అసోసియేషన్ యూనియన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఇంటి పనులు అప్పగించాలని శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు తాండ్ర సదానందం, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి భవన యాజమానులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రేతర, ఇతర జిల్లాల నుంచి వస్తున్న మార్బుల్ అండ్ టైల్స్ కార్మికుల వల్ల పనుల్లో నాణ్యత లోపాలు ఎదురవుతున్నాయని తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్‌లో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనియన్ గుర్తింపు కార్డు తీసుకోవాలని, ప్రతి నెలా సమావేశం నిర్వహించు కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రధానంగా యూనియన్ నిర్ణయించిన ధరలకు మాత్రమే పనులు చేయాలి తప్ప, ఆ ధరలను తగ్గించి పని చేయడం వలన నాణ్యత లోపిస్తుందని హెచ్చరించారు. ఇంటి యజమానులు తక్కువ రేటుకు పనిచేసే వారిని ఆశ్రయిస్తే భవిష్యత్తులో రిపేర్లకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు వచ్చే జనవరి 2026 మాసం నుంచి మార్బుల్ పనులకు కొత్త ధరలను యూనియన్ నిర్ణయిస్తుందని, ఆ ధరల ప్రకారమే యజమానులు పనులు చేయించుకోవాలని కోరారు. పని ఇచ్చేటప్పుడు కార్మికుల వద్ద యూనియన్ కార్డు ఉందా లేదా అని పరిశీలించాలని, యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, తక్కువ ధరలకు పని చేయించుకుంటే తలెత్తే సమస్యలకు యూనియన్ బాధ్యత వహించదని వారు స్పష్టం చేశారు. ఇంటి ఇంటీరియర్ పనిలో నాణ్యత చాలా ముఖ్యమని, లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకునే యజమానులకు లోపాలు ఉన్న పనుల వల్ల ఇబ్బంది కలగకూడదని అన్నారు. ఇటీవల పని నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు అందాయని, యూనియన్‌లో లేని కార్మికులు సగం పనులు చేసి విడిచిపెట్టి వెళ్తున్నారని ఆయన వివరించారు.

## పులి చెరువును పర్యాటక ప్రాంతం చేయడమే లక్ష్యం



..ఆలేరు, డిసెంబర్ 1,ప్రభాతవా

బ్రహదూర్‌పేట పులి చెరువును పర్యాటక ప్రాంతంగా చేయడమే లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో సుందరీకరణ పనులు మూడు కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలు అమృత్ 2.0 నిధులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు చెరువు వద్ద సాయంకాలం తో పాటు సెలవు రోజుల్లో వచ్చి గడిపే అందుకు అవసరమైన కల్పించనున్నారు. చెరువు వద్ద కట్ట విస్తరణ, గ్రీనరీ, లైటింగ్, బెంచీలు, పూల మొక్కలు, ఏర్పాటు చేసి అంతా పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. పట్టణాలలో పెరుగుతున్న జనాభా సంఖ్యను దృష్టిలో పెట్టుకొని చెరువులను అభివృద్ధి చేయడం కల్పించిందన్నారు. చెరువులు సుందరీకరణ ద్వారా పిల్లలతో పాటు పెద్దలు కూడా బయటికి వచ్చి పేద తీరే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణ, సమ్మయ్య, అంగడి ఆంజనేయులు, కుళ్ళ నర్సింహులు, వట్టిపల్లి లక్ష్మణ్, సిద్దిరాజు, రాములు,కుళ్ళ సతయ్య, సిద్దులు, పర్శి నరేశ్,ఉతా పవన్, రాజేష్, మల్లెల శ్రీకాంత్, క్రాంతి, ఎలందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 4,5,6వార్డులో సమస్యల పరిశీలన



.యాదగిరిగుట్ట, డిసెంబర్ 01,ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పాత గుండ్లపల్లి , బీసీ కాలని లో పలు సమస్యల మీద బీజెపి పార్టీ ఆధ్వర్యంలో 4,5, 6 వార్డులను పర్యటించారు. సమస్యలను గుర్తించి మున్సిపల్ కమిషనర్ ని కలిసి మెమోరాండంను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ పేరు కే మున్సిపల్ కాని సమస్యల దిబ్బ గా ఉంది. ఈ కింది సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం జరిగింది 1 . బాలుర హాస్టల్ నుండి వడయిగూడెం వరకు సీసీ రోడ్ పోయాలి. అక్కడ నీళ్లు పోవడం ద్వారా వాడాయి గూడెం నుండి పాత గుండ్లపల్లి రాకపోకలు పూర్తిగా బంద్ అయింది. 2. స్మశానం వరకు సీసీ రోడ్ పోయాలి. 3. బాలుర హాస్టల్ దగ్గర ఉన్న వ్యర్థాలు పూర్తిగా తొలగించాలి. 4. అమృత్ స్కీమ్ లో భాగంగా తొవ్విన సీసీ రోడ్ లను తిరిగి నిర్మించాలి. 5. అంగడి కింది నుండి హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్స్ అమర్చాలి. 6. పాతగుండ్లపల్లి, బీసీ కలని, శ్రీరామ్ నగర్ లోని వృద్ధులకు పింఛన్ కేంద్రం ఇక్కడే ఏర్పాటు చేయాలి . 7. పురాతన రామాలయం, శివాలయాన్ని పునరుద్ధరించాలి. ఇట్టి కార్యక్రమం లో స్టేట్ సెల్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమోళి, ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్ , కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు భోంగిరి శ్యామ్, తాళ్ల భాస్కర్ రెడ్డి, బండారపు మల్లేష్, దొమ్మాట నరేష్, శివరాత్రి శ్రీశైలం, గాదె వంశీ , సుధగాని శివ, కాలూరి విజయ్,దేవర స్వామి, బొమ్మ నరేష్, ఆలేటి రాజు ,రాపోల్ నవీన్ ,శివరాత్రి వంశీ ,శివరాత్రి రాజు ,శివరాత్రి సాయి ,తేజ ,బోధ సందీప్ ,శివరాత్రి బాబు ,ఆలకుంట్ల చందు ,ఆలకుంట్ల నాగార్జున ,శివరాత్రి చందు, కర్రె శ్యామ్ సంధ ప్రవీణ్, రమేష్ తదితురులు పాల్గొన్నారు.